# కర్నూలు | నంద్యాల
# వార్త
5 ఆగస్టు 2025 మంగళవారం పేజీలు 4


## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి దృష్టిసారించండి

**– ఎమ్మెల్యే కోట్ల**

**బేతంచెర్ల, ఆగష్టు 4, ప్రభాతవార్తః**
ప్రభుత్వ హాస్టళ్లల్లో విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అధికారులను అదేశించారు. సోమవారం మండల సమీపంలోని బనగానపల్లె రహదారిలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు.గత కొంతకాలంగా విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యార్థినిలతో ప్రత్యక్షంగా మాట్లాడారు.త్వరలోనే విద్యార్థులకు అవసరమైన బెడ్‌షీట్‌లను అందజేస్తామని అలాగే దాతల సహకారంతో విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల సామాగ్రిని దాచుకునేందుకు సెల్ఫ్‌లు ఏర్పాటు చేయిస్తామని హామి ఇచ్చారు. మండలస్థాయి అధికారులు వారానికి ఒకసారైన హాస్టల్స్‌ను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణమే వాటిని పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. అలాగే కస్తూరిబాగాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల సీట్లు కేటాయింపుపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్‌ఎఫ్, సిపిఐ నాయకులు భార్గవ్, ఉదయ్, మధుశేఖర్ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేతో పాటు తహశీల్దార్ నాగమణి, ఎంఈవో సోమశేఖర్, ఎంపీడీఓ ఫజుల్‌రహిమాన్, వైద్యాధికారులు, మండల టిడిపి నాయకులు యల్లనాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మీ, మేకల నాగరాజు, రూబెన్, ప్రిన్సిపాల్ అబిదా బేగం తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల సర్వతోముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం

**ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**: మంత్రి టి.జి.భరత్**

**కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 4 ప్రభాతవార్త**
మహిళల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ఉందని కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకుంటున్న మహిళలతో పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలియజేశారు. కర్నూలు కెవిఆర్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు ఏప్రిల్ 15న ప్రారంభించ బడిన కుట్టు మిషన్ల శిక్షణ మరికొద్ది రోజులలో 100 రోజులు పూర్తి చేసుకోనున్న సందర్భంగా మహిళలు మంత్రిని ఆహ్వానించారు. వారు ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి టి.జి.భరత్ మాట్లా డుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళా అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా, అలాగే ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుందని తెలియజేశారు. అలాగే బొమ్మలు తయారు చేసే నైపుణ్యాన్ని కూడా అందించే చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ సమావేశానికి బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి, కార్పొరేటర్ పరమేష్, ప్రభావతి, రజని మహిళలు పాల్గొన్నారు.



# కర్నూలు మెడికల్ కాలేజీలో..వివాదాల జోరు..!

- నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటులో వైద్యుల్లో వర్గ పోరు
- క్యాంటీన్ వివాదంలో డాక్టర్ల గ్రూపిజం
- ర్యాగింగ్ విషయంలో వైద్య విద్యార్థుల గ్యాంగులు
- అడ్వర్టైజ్మెంట్ బోర్డ్‌ల లీజులో అవకతవక




**మన మెడికల్ కాలేజీలో ఒక సీనియర్ ప్రిన్సిపల్.. ఐదుగురు వైస్ ప్రిన్సిపల్స్ .. ఇద్దరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు.. పనిచేస్తున్నారు. అమ్మో .. ఇంతమంది అధికారులు ఉంటే పరిపాలన బహు బాగుంటుంది అను కోవచ్చు.. కానీ మన కర్నూలు మెడికల్ కళాశాలలో పరిపాలన మాట ఎలా ఉన్నా... వివాదాలు మాత్రం రోజురోజుకూ ముదురుతున్నాయి.. ఒకటి.. అరాకాదు.. ప్రతి విషయం సమస్యగానే మారుతుంది. వైద్యుల మధ్య వివాదాలు.. విద్యార్థుల మధ్య వివాదాలు.. కళాశాలకు ఆదాయం పెరిగే విషయంలో వివాదాలు.. ఇందుకు పరిపాలనలో సున్నితత్వమే కారణమా.. లేక పరిపాలన వైఫల్యమే కారణమా..**

**కర్నూలు, ఆగస్టు 04, ప్రభాతవార్త :**
ఖండంతరాల్లో ఇమేజ్ ఉన్న కర్నూలు మెడికల్ కళాశాల ఘనత తగ్గిపోతుంది. అందుకు కారణం వివాదాలు పెరగడం. ఓ విషయంలో పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు అంటూ వివాదం రేగింది. మరో అంశంలో పనిచేస్తున్న వైద్యుల మధ్యలోనే గ్రూపులు వచ్చాయి. ఇలాంటి సమస్యలు కళాశాల పరిపాలన అధికారులకు సంబంధం లేదు అనుకోవచ్చు.. కానీ ఇన్స్టిట్యూషన్ పరువు మర్యాదలు కాపాడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ సహా ఇతర పర్యవేక్షకులదే అని చెప్పక తప్పదు. ప్రస్తుత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మకు ప్రిన్సిపల్ గా చాలా మంచి పేరు ఉంది. అయితే ఆమె సున్నితత్వం కొన్ని విషయాల్లో వైఫల్యాలుగా మారుతుందని చర్చ జరుగుతుంది. ప్రిన్సిపాల్ కు సహాయంగా ఐదుగురు వైస్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. ఐదుగురు వైస్ ప్రిన్సిపాల్స్ ఉండం ఏంటి అని ఒకింత ఆశ్చర్యం కలగవచ్చు. ఐదుగురు అడ్మినిస్ట్రేషన్ పనులలో ఉంటే వారు చెప్పాల్సిన తరగతుల మాటేంటి అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఇక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ గా ఇద్దరు మహిళలు ఉన్నారు. వారు ఈ మధ్య బదిలీలపై వచ్చారు. మొత్తం మీద ఎనిమిది మంది పర్యవేక్షణలో కర్నూలు మెడికల్ కళాశాల వివాదాలను మూట కట్టుకుంటుంది. వివాదాలను ఒకసారి పరిశీలిస్తే...

**నాలెడ్జ్ సెంటర్ వివాదం..**
మెడికల్ కళాశాల లో నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు అనేది ఒక వివాదాంశం. పూర్వ విద్యార్థులు కళాశాలలో అత్యాధునిక టెక్నాలజీతో మెడికల్ ఎడ్యుకేషన్ అప్డేట్స్ ఎప్పటికప్పుడు అందించే విధంగా నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చింది. అయితే సదరు నాలెడ్జ్ సెంటర్ ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే అంశమే వివాదంగా మారింది. మెడికల్ కాలేజీ మైదానంలో నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రపోజల్స్ ఉన్నాయి. అయితే ఉన్న మైదానంలో ఈరోజు నాలెడ్జ్ సెంటర్ రేపు మరో సెంటర్ అంటూ పోతే మైదానం ఎక్కడ ఉంటుంది అని ప్రస్తుత విద్యార్థులు అధ్యాపకులు ఆక్షేపిస్తున్నారు. దీంతో సెంటర్ ఏర్పాటు విషయంలో తీవ్ర వివాదం రేగింది. ఈ విషయం ప్రస్తుత విద్యార్థులకు, పూర్వ విద్యార్థులకు సంబంధించిన అంశంగా కళాశాల యాజమాన్యం చూస్తూ ఉండిపోయింది. అయితే ఈ విషయం సోషల్ మీడియా వేదికగా తీవ్ర ప్రచారంలో ఉంటూ కళాశాల ప్రతిష్ఠకు భంగం కలిగిస్తుంది.

**క్యాంటీన్ వివాదం..**
ఇక మరో అంశం మెడికల్ కళాశాల క్యాంటీన్ వ్యవహారం. ఇందులో కొందరికి లీజు ఉంది. మరికొందరిలో వ్యతిరేకత ఉంది. ఇందులో కోర్టు ఆశ్రయించడం కోర్టు నుంచి స్టే తెచ్చుకోవడం తదితరాంశాలు..

• వివరాలు 2లో

## ఉద్యోగం ఇప్పిస్తామని టోకరా..!

**– ఇద్దరిపై 420 కేసు నమోదు**
**– ఒకరు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బంధువు గుమ్మనూరు నారాయణ....**
**– మరొకరు ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఇన్‌చార్జి నూర్ అహ్మద్**
**– అడ్వాన్సుగా ఐదు మందితో రూ.5 లక్షలు**

**ఆదోనిటౌన్, ఆగస్టు04, ప్రభాతవార్త :**
సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని ఐదు మందితో ఒక్కొక్కరితో రూ.లక్ష చొప్పున ఐదుమందితో రూ.5 లక్షలు ఇప్పించుకుని, అడిగితే మీ అంతు చూస్తానని బెదిరిస్తున్నాడని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై 420 కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సీఐ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 2019 సంవత్సరంలో సచివాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బంధువులు గుమ్మనూరు నారాయణ, స్థానిక ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఇన్‌చార్జి నూర్ అహ్మద్ రూ.5 లక్షలు ఇప్పించుకున్నారన్నారు. ఐదు మందిలో ఇద్దరు ఆదోని పట్టణానికి చెందిన బాధితులు వెంకటేష్, ప్రశాంత్, మరో ముగ్గురు అనంతపురం పట్టణానికి చెందిన భాస్కర్, అశోక్, ఇమ్రాన్‌లు ఉన్నారన్నారు. వీరిని నమ్మించి ఉద్యోగాలు వస్తే ఒక్కొక్కరు రూ.3 లక్షలు ఇవ్వాల్సి ఉంటుం దని, అడ్వాన్సుగా రూ.లక్ష చొప్పున ఐదు మందితో రూ.5 లక్షలు ఇప్పించుకున్నారన్నారు. ఐదుమందిని నమ్మిచేందుకు నూర్ అమ్మద్ గుమ్మనూరు నారాయణ ఫోన్ పేకు రూ.75 వేలు కొట్టించాడని తెలిపారు. తిరిగి తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు డబ్బులు ఇవ్వాలని అడుగగా మీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుమ్మనూరు నారాయణ, నూర్ అహ్మద్‌లపై 420 కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు చెప్పారు.

## తాగు,సాగుకు జీడీపీ.. నీరు విడుదల..!

**– జీడీపీకి 1టీఎంసీ నీరు మాత్రమే**



**గోనెగండ్ల, ఆగస్టు, 3, ప్రభాతవార్త**
జిల్లాలో ఎకైక మధ్యతరహానీటి పారుదల ప్రాజెక్టు అయిన (సంజీవయ్యసాగర్) గాజులదిన్నె ప్రాజెక్టు కు ఈఏడాది నీటి కష్టాలు రాన్నుట్లు తెలుస్తుంది.ఈ ఏడాది ఆగస్టు నెల ప్రారంభం అయినప్పటి ఇప్పటి వరకు ప్రాజెక్టుకు ఒక్కసారి కూడా వరద నీరు వచ్చి చేరలేదు.ప్రస్తుతం కేవలం ప్రాజెక్టులో 1టీఎంసీ నీరు మాత్రమే ఉంది. ఇక వర్షాల వల్ల ప్రాజెక్టుకు వరదనీరు వచ్చి చేరుతుందన్న ఆశాలు కూడా సన్నగిల్లుతున్నాయి.రోజుకు ప్రాజెక్టు నుంచి ఆవిరి రూపంలో 30నుంచి 50క్యూసెక్కుల వరకు వృధా అవుతుంది.

**– హంద్రీనీవా నుంచి రోజుకు 110క్యూసెక్కుల నీరు మాత్రమేః**
హంద్రీనీవా (శ్రీశైలం బ్యాక్ వాటర్) నుంచి జీడీపీకి గత 15 రోజులుగా రోజుకు 110 క్యూసెక్కుల నీరువచ్చి చేరుతుంది. ఈ నీరు ప్రస్తుతం ప్రాజెక్టుకు జీవనాధారం హంద్రీనీవా నారు లేక పోతే ప్రాజెక్టు ఎండిపోయి ఉండేది.దీని కింద ఉన్న పంటలు,తాగునీరు పథకాలకు నీరు లేక ఇబ్బందులు వచ్చేవి.గత నాలుగు రోజుల నుంచి జీడీపీ కి మళ్లించిన ఎల్లెల్సీ నీరుకూడా నిలిపి వేశారు.ఇదే పద్దతి కొనసాగితే ఇక ప్రాజెక్టుకు నీరు ఇక్కట్లు తప్పవని చెప్పవచ్చును.

**–ఎడమ కాలువ ద్వార కోడుమూరు తాగునీటికి 70క్యూసెక్కుల విడుదలః**
వర్షాలు కురియక పోవడం కారణంగా గ్రామాలలో తాగునీటి ఇక్కట్లు వస్తున్నాయి అందులో బాగంగా కోడుమూరు,ఆ పరిసర ప్రాంతాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో గాజులదిన్నె ప్రాజెక్టు అధికారులు 10రోజుల నుంచి కోడుమూరు జీడీపీ ఎడమ కాలువ ద్వార రోజుకు హంద్రీనదికి 70 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.దీంతో కోడుమూరు పరిసరప్రాంతాల గ్రామాలకు తాగునీటి ఇక్కట్లు తీరనున్నాయి.కోడుమూరు హంద్రీనదిని చేరితే కోడుమూరు తాగునీటికి 30క్యూసెక్కుల నీరు వదలి మిగత 40క్యూసెక్కుల నీటిని ఎల్లెల్సీ కింద పంటలు సాగు చేసుకున్న రైతులకు మళ్లిస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**–కుడి కాలువ ద్వార 100క్యూసెక్కుల నీరు విడుదలః**
ప్రాజెక్టు దిగువ ప్రాంతంలో రైతులు వర్షాలు కురుస్తాయన్న ఆశతో ఎక్కువగా పత్తి పంటను సాగు చేసుకున్నారు.అయితే వర్షాలు కురియక పోవడంతో పంట ఎండిపోతుంది.దీంతో ప్రాజెక్టు అధికారులు కుడికాలువ ద్వార రోజుకు 100 క్యూసెక్కుల నీటిని సాగు చేసిన పంటలకు విడుదల చేస్తున్నారు.ప్రాజెక్టు కింద కేవల ం రబీ సీజన్‌లో మాత్రమే పంటలకు విడుదల చేయాలి కాని ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో నీటిని విడుదల చేసిరైతులకు అందిస్తున్నారు.

**–జీడీపీకి నిలిచిపోయిన ఎల్లెల్సీ మళ్లింపుః**
గాజులదిన్నె ప్రాజెక్టుకు గత 15 రోజులుగా ఎల్లెల్సీ నీటిని మళ్లించారు.అయితే గత నాలుగురోజులుగా జీడీపీకి నీటి విడుదలను ఎల్లెల్సీ అధికారులు నిలిపివేశారు.గోనెగండ్లకు ప్రస్తుతం ఎల్లెల్సీ నుంచి 75 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల అవుతుంది.అందులో 30 క్యూసెక్కుల నీటిని కోడుమూరు పంట పొలాలకు మళ్లించి మిగిలిన 45 క్యూసెక్కుల నీటిని గోనెగండ్ల పంట పొలాలకు తాగునీటి పథకాలను మళ్లిస్తున్నారు.ఇక జీడీపీకి కేవలం హంద్రీనీవా నీటి పైనే ఆధాపడి ఉంది.ఇక జీడీపీ కింద రబీలో గుకు నీటి ఎలా అన్నది ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయకట్టు రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# రెవెన్యూ సర్వేపై ప్రత్యేక దృష్టి సారించండి

**: నీడ్ బెస్ట్ డిస్కొన్సి సర్వేను వేగవంతంగా పూర్తి చేయండి**
**: రెవెన్యూశాఖలో వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి**
**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ఆత్మకూరు, ఆగస్టు04, ప్రభాతవార్త:**
జిల్లాలో రెవెన్యూ శాఖలో సర్వేలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు స్పందించే విదంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హజరైయారు. ప్రజలు తమ దృష్టికి తీసుకవచ్చిన సమస్యలను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. రీ ఓపెన్ కేసులను త్వరగా పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని తెలిపారు. ప్రజా పిర్యాదులకు స్పందించిన ఎక్కువ శాతం బేతంచర్ల, పాణ్యం, నంద్యాల రూరల్, రుద్రవరం రూరల్, బనగానెపల్లె, కొత్తపల్లి, జూపాడుబంగ్లా మండలాలో ఎక్కువ శాతం సమస్యలు ఉన్నాయని వాటిపై అధికార యంత్రాంగం దృష్టి సారించి ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నీడ్ బెస్టు పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి, గడివేముల, కోవెలకుంట్ల, ఆళ్ళగడ్డ, మండలాలో తక్కువశాతం పురోగతి సాధించారని అందుకు ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించి నేటికి పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని అన్నారు. డిపెన్సీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న మార్గదర్శి కుటుంబాలను త్వరగా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. వాటా స్ఫ్ గవర్నర్స్ మన మిత్రపై ప్రజలకు అవగాహన కలి ్పంచాలన్నారు. ప్రజల నుంచి, పిజిఆర్ఎస్ ద్వారా



జిలా కలెక్టర్ స్వీకరించిన ధరఖాస్తుల వివరాలు పాములపాడు మండల కేంద్రానికి చెందిన బాలస్వామి తన 2.80ఎకరాల భూమిని శ్రీశైలం కుడి మెయిన్ కేనాల్ కోసమని ప్రభుత్వ భూమిగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారని తెలిపారు. ఆ భూమిని పరిశీలించి పట్టా భూమిగా మార్చేలే చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. బండిఆత్మకూరు మండలంలోని బోధనం గ్రామానికి చెందిన జి.పెద్దన్న తనకున్న భూమి ఆర్‌ఓఆర్ క్రింద నోటీసులు ఇవ్వడం జరిగిందని, స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండానే తన పేరును ఆన్‌లైన్ నుండి తొలగించారని కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. కొత్తపల్లి మండలంలోని పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన 39 ఎస్సీ కుటుంబాల వారికి చెందిన భూములు వివిద కారణాల వల ఆన్‌లైన్‌లో డిస్యూట్ అని నమోదు చేయడం జరిగిందని పిర్యాదు చేశారు.

నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యం.. నులి పరుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఆల్‌బెండోజెల్ మాత్ర సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండేందుకు తోడ్పాటు ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో వైద్యఆరోగ్య శాఖ ఆద్వర్యంలో నులిపురుగుల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. విద్యార్థులకు ఆగుష్టు 12 జాతీయ నులిపురుగు దినోత్సవం సందర్బంగా అంగన్‌వాడి కేంద్రాలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలు ప్రభుత్వ, ప్రవేట్ జూనియర్ కళాశాలలు ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలో నులిపురుగు నివారణ మాత్రలు ఆల్బెండోజెల్ మాత్రలను సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల చిన్నారులకు బోజనం తర్వాత మూడు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు బోజనం అనంతరం అందేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు.

**ప్రకృతి వ్యవసాయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం ...** జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో జనజీవ మృతం ద్వారా ఉత్పత్తి చేసిన ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించారు. ఎటువంటి రసాయనాలు, పురుగు మందులు ఉపయోగించుకుంటూ భూమిని నీటిని సంరక్షిస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటలతోని ప్రకృతిని కాపాడుకునే విదంగా ముందుండాలని తెలియజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి, మండల తహశీల్దార్ రత్నారాధిక, హౌసింగ్ ఏఈ మహేశ్వరరెడ్డి, మండల ఇంచార్జీ ఎంపిడిఓ ఉమర్, ఆత్మకూరు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము, పలుశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవార్లా.. మజాకా..!

- నదితీర ప్రాంత పాఠశాలలకు మూకుమ్మడి సెలవు..
- మండలంలో 20 పాఠశాలలు అనధికారికంగా మూత..
- సంకనాకుతున్న సదువులు..

**అసలే అక్షరాస్యతలో చిట్టచివరిగా ఉంటున్న కోసిగి మండలంలో అయ్యవార్లు తమ స్వార్థాన్ని ఉపయోగించు కుంటున్నారు.. సోమవారం మండలంలోని20 ప్రభుత్వ పాఠశాలలు అనాధికారికంగా సెలవులను ప్రకటించున్నారు.. దీంతో సగం మండలంలోని పాఠశాలలన్నీ మూత పడ్డాయి..దీంతో చదువులుమాత్రం చంకనాకు తున్నాయి..**
**వివరాలను పరిశీలిస్తే..**

**కోసిగి, ఆగస్టు 4, ప్రభాతవార్త**
కోసిగి మండలం సమీపంలో వెలసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామికి శ్రావణమాసంలో అత్యంతవైభవంగా పూజలను నిర్వహిస్తారు.. ఇందులో భాగంగానే శ్రావణ మాసంలోని నాలుగు సోమవారాల్లో భక్తులు అత్యంత భక్తితో పూజలు చేస్తారు.. కాగాఈ పూజలకు సంబందించి చివరి నాలుగో సోమవారం ఉరుకుంద ఈరన్న స్వామి తుంగభద్ర నదిలో జలాభిషేకం చేసేందుకు భక్తులు పురోహితులు నదికితీసుకువస్తారు..దీనిని పురస్కరించుకుని నదీతీర ప్రాంతంలో ఉండే గ్రామాలన్నీ పండుగను చేసుకుని సంబరాలు జరుపుకుంటారు..అయితే ప్రస్తుతంఈ సోమవారం రెండో వారం ఈ రోజు ఎక్కడ కూడా ఏ గ్రామంలో సైతం ఉత్సవాలు జరుపుకోరు.. కానీ మన అయ్యవార్లు మాత్రం ఉత్సహం ప్రదర్శించి సోమవారం నాడు మూకుమ్మడిగా 20 పాఠశాల లకు సెలవును ఇచ్చుకున్నారు..దీంతో సోమవారం కోసిగి మండలంలోని నదీతీర ప్రాంతంలోఉండే అన్ని పాఠశాలలు మూత పడ్డాయి..

**ఇందుకు సంబందించి పాఠశాలల వివరాలు:**
కందుకూరు, అర్లబండ, మూగలదొడ్డి, సజ్జలగుడ్డం, పల్లెపాడు, నేలకొసిగి, జంపాపురం, ఐరన్‌గల్, దుద్ది, చింతకుంట, కామనదొడ్డి, పెద్దభూంపల్లి,వందగల్, చిన్నభూంపల్లి, దొడ్డి, బెలగల్, జుమ్మలదిన్నె, జంపాపురం, ఇవన్నీ శ్రావణ మాసం చివరి సోమవారం స్థానిక సెలవును ఇచ్చుకోవాల్సి ఉంది..కానీ మాస్టార్లు మాత్రం కాస్తా ఉత్సాహం చూపి ముందుగానే సెలవును ప్రకటించుకున్నారు..ఇలా అందరూ మూకుమ్మడిగా సెలవును తీసుకోవడంతోమండలం చిన్నబోయిందని చెప్పవచ్చు..ప్రతి సంవత్సరం ఈ శ్రావణ మాసంలో చివరి సోమవారం ఉరుకుంద ఈరన్న స్వామి పర్యటించే ప్రాంతాలైన కందుకూరు, కామనదొడ్డి, కడదొడ్డి, అగసనూరు, సాతనూరు, అర్లబండ, మూగలదొడ్డి గ్రామాల్లో మాత్రం తప్పనిసరిగా స్థానిక సెలవును అధికారికంగాప్రకటించుకునే వారు.. కానీ ఈ సోమవారం మాత్రం అనాధికారికంగా సెలవును ప్రకటించుకున్నట్లు తెలుస్తోంది.. ఇప్పటికైనా సంబందిత విద్యాధికారులు స్పందించాల్సి ఉంది..



**ఎంఈవో వివరణ:**
నదీతీర ప్రాంతాలతో పాటు కోసిగి మండలంలోని పలు పాఠశాలలు మూకుమ్మడిగా సెలవును ప్రకటించుకోవడంపై కోసిగి ఎంఈవో-1 బాలయ్య దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.. ఇందుకు ఎంఈవో మాట్లాడుతూ నేను కొత్తగా ఎంఈవోగా బాధ్యతలను చేపట్టడం జరిగిందని, అయితే కోసిగి ప్రాంతంలో ఎప్పుడు స్థానిక సెలవును ప్రకటించు కుంటారో తనకు తెలియదన్నారు. .అయినా తను శిక్షణ కార్యక్రమంలో ఉన్నట్లు చెప్పి విషయాన్ని దాటువేయడం గమనార్హం..

## అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు..

**: నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ ..**
**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు**

**కర్నూలు, ఆగస్టు 04, ప్రభాతవార్త :**



సోమవారంప్రజలు ఇచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం చేయొద్దని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని నగరపాలక అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, సిటిప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు మెడికల్ కాలేజీలో.. వివాదాల జోరు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జరిగాయి. తరచుగా క్యాంటీన్ కు ఒక వర్గం తాళం వేయడం మరో వర్గం ఆ తాళాన్ని పగలగొట్టడం జరుగుతుంది. ఈ తాళం వేయడం, తాళం పగలగొట్టడం ఇలాంటి వివాదాలు ప్రైవేట్ స్థలంలో జరగడం లేదు.. మెడికల్ కళాశాల ప్రాంగణంలోనే జరుగుతున్నాయి. ఇలాంటి విషయాల పట్ల కాలేజీ యాజమాన్యం చొరవ చూపి వివాదాన్ని పరిష్కరించడం... లేదా పూర్తిగా క్లోజ్ చేసి, మరోచోట క్యాంటీన్ ఏర్పాటు చేయడం తదితర అంశాలు పరిశీలించవచ్చు... కానీ ఇక్కడ అలాంటి ప్రయత్నాలు ఏమీ లేవు. మెడికల్ కాలేజీ క్యాంటీన్ అంటేనే ఒక వివాదాంశంగా నిలిచిపోతోంది.

**అడ్వర్టైజ్మెంట్ బోర్డుల వ్యవహారం..**

కళాశాల మైదానం హాస్టలు ఇతర ప్రాంతాల్లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డ్ ల వ్యవహారం చాలా కాలంగా వివాదంగా ఉంది. అసలా బోర్డులు ఎప్పుడు.. ఎవరికి ఇచ్చారు. అప్పటి లీజ్ కాల వ్యవధి ఎంతవరకు... లీజ్ గడువు పూర్తయ్యాక మళ్లీ ఎవరు పొడిగించారు. ఎంతకాలం పొడిగించారు. ఏ రేటుకు పొడిగించారు. అనే అంశాలన్నీ వివాదం గానే ఉన్నట్లు చర్చ జరుగుతుంది. ప్రస్తుతం రాజవిహార్ ఎదురుగా మెడికల్ కాలేజీ హాస్టల్ లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డుకు వచ్చే ఆదాయం ఎంత.. జిల్లా పరిషత్ కాంపౌండ్ లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు వచ్చే ఆదాయం ఎంత అనేది పాత అధికారులకు మాత్రమే తెలుసు. అందులో మతలబులు కొత్త అధికారులకు తెలియదు. ఇదే విషయంపై ప్రస్తుత ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ కొన్ని నెలలుగా సదరు ఫైలు తీసుకురమ్మని పరిపాలన విభాగానికి చెందిన వారికి చెబుతూనే ఉన్నారు. కానీ వారు ఆ ఫైల్ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకురాలేదని సమాచారం. అందులో ప్రధానంగా ప్రస్తుత లీజు సమయాన్ని పొడిగించడంలో ఫోర్జరీ జరిగిందని ఆరోపణలు ఉన్నాయి ఈ వివాదం పరిష్కారం కాక కళాశాలకు వచ్చే ఆదాయానికి ఇప్పటికే గండి పడింది. ఇక వివాదాలపరంగా వ్యాపార రంగంలో చులకన అయిపోయింది.

**ర్యాగింగ్ గందరగోళం..**

కళాశాలలో ర్యాగింగ్ అనేది మరో అంశం ర్యాగింగ్ జరుగుతుందా లేదా అనే విషయంపై తరచుగా వివాదాలే జరుగుతున్నాయి. కళాశాలలో ర్యాగింగ్ జరిగిందని మీడియాలోనూ, పోలీసులను చర్చ జరుగుతుంది. మీడియా ప్రతినిధులను మీడియాలో కథనాలపై స్పందించి కానీ పోలీసు చర్యలపై స్పందించి గాని కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకున్న దాఖలాలు లేమీ లేవు. ర్యాగింగ్ ఆరోపణలు వస్తే యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అసలు ర్యాగింగ్ జరిగిందనే విషయాన్ని ఒక్కసారి కూడా అంగీకరించరు. ప్రస్తుతం బాయ్స్ హాస్టల్లో ర్యాగింగ్ జరిగింది అనే అంశం తెర పైకి వచ్చింది. అసలు ర్యాగింగ్ జరగలేదని యాజమాన్యం ఖండిస్తుంది. కేవలం వినాయక చవితి చందాల విషయంలో చిన్న విభేదాలు వచ్చాయని చెబుతుంది. అయితే యాంటీ ర్యాగింగ్ కమిటీ మాత్రం ఏర్పాటు చేసింది. అంటే ర్యాగింగ్ జరిగింది అని చెబితే ర్యాగింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి... అందుకే ర్యాగింగ్ జరగలేదని చెబుతూ ర్యాగింగ్ నివారణ చర్యలు మాత్రం తీసుకుంటున్నారు. ఇది యాజమాన్య వైఫల్యమా సర్దుబాటు చర్యలా అర్థం కావడం లేదు. ఇలా కర్నూలు మెడికల్ కళాశాలలో చెప్పుకుంటూ పోతే చాలా అంశాలు వివాదాలుగా పెండింగ్లో నిలిచిపోయాయి. సదర వివాదాలు పరిష్కరించడంలో పరిష్కరించకపోవడంతో కళాశాల ప్రతిష్ట దిగజారుతోంది

వివరణ.. కళాశాలలో వివాదాల విషయంపై ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మను ప్రభాతవార్త వివరణ కోరగా.. నాలెడ్జ్ సెంటర్ వివాదం చాలా కాలంగా ఉందన్నారు. గత ప్రిన్సిపల్ సమయంలో ప్రభుత్వం నుంచి పర్మిషన్స్ వచ్చాయి. భూమి పూజ కూడా జరిగిందన్నారు అయితే ప్రస్తుతం ఫండ్ రైజింగ్ సంబంధించి పనులు ఉన్నట్లున్నాయన్నారు. అందులో వివాదాలకు సంబంధించి తనకు ఎవరు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని... ఫిర్యాదు వస్తే తాను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. కళాశాల క్యాంటీన్ విషయంలో కళాశాల యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆది లీజుకు ఇచ్చేశామని లీజ్ దారులకు కొందరు వైద్యులకు మధ్య వివాదం నడుస్తుందన్నారు. అయితే కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న వివాదం అనే విషయంపై ఆమె స్పందిస్తూ.. మరోసారి ఇలాంటి వివాదం వస్తే ప్రభుత్వానికి రాస్తానని ప్రిన్సిపల్ చెప్పారు. కళాశాలకు సంబంధించి అడ్వర్టైజ్మెంట్ బోర్డుల వ్యవహారం పై త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఇక కళాశాలలో ఐదుగురు వైస్ ప్రిన్సిపల్స్ ఉన్న విషయంపై ఆమె మాట్లాడుతూ.. స్టూడెంట్స్ ఎక్కువగా ఉన్నారు కావున ఐదుగురు వైస్ ప్రిన్సిపాల్స్ ఉన్నారన్నారు. అయితే విద్యార్థులు అటెండెన్స్ తక్కువగా ఉన్న విషయంపై పరిశీలిస్తున్నామన్నారు. కొందరు అధ్యాపకులు సమయాభావం పాటించకపోవడంలో వివిధ కారణాలు ఉంటాయన్నారు. త్వరలో వైద్యుల పర్ఫామెన్స్ డీటెయిల్స్ తీస్తున్నామని.. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. తాజాగా బాయ్స్ హాస్టల్ లో ర్యాగింగ్ జరగలేదన్నారు. కేవలం వినాయక చవితి చందాల విషయంలో చిన్న వివాదం అన్నారు. అయినప్పటికీ యాంటీ ర్యాగింగ్ కమిటీని ఏర్పాటు చేసి విచారిస్తున్నామన్నారు. నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నర్సమ్మ వివరించారు.

## జిజిహెచ్ కర్నూలులో అవినీతికి అడ్డుకట్ట వేయాలి..

**కర్నూలు, హాస్పిటల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్) లో కొనసాగుతున్న అవినీతి, అక్రమాలపై మాల మహానాడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. గత పద్దెనిమిదేళ్లుగా జిజిహెచ్‌లో సీనియర్ సహాయకుడిగా పని చేస్తున్న ఉద్యోగి బదిలీ అయినప్పటికీ అధికారికంగా పదవి నుంచి తప్పుకున్నట్లుగానే కనిపించినా, అసలు విధులు ఇంకా కొనసాగిస్తూ ఉన్నాడని ఆందోళన వ్యక్తమైంది. ఆ సీనియర్ ఉద్యోగిపర్యవేక్షకుల మద్దతుతో, తన అనుచరులకు సీట్లు కేటాయించి, కమిషన్ల రూపంలో కొంతమంది కంపెనీలతో కలిసి అనేక లావాదేవీల్లో పాలుపంచుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అతని సూచనల మేరకే కొంతమంది అధికారులను ఇతర శాఖల నుంచి మార్చి, అవసరమైన వారికి విధులు అప్పగించడమూ జరుగుతోందని సమాచారం. ఈ పరిస్థితుల వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు అన్యాయం గురవుతున్నారు. ప్రత్యేకంగా శీది, శీగి వర్గాల అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని మాల మహానాడు అధ్యక్షులు తెలిపారు. 107 మంది ఉద్యోగులను తొలగించి, తక్కువ సంఖ్యలో - కేవలం 20 మందిని మాత్రమే తిరిగి తీసుకోవడం వెనక అవినీతి కారకుల హస్తం ఉన్నదని ఆరోపించారు. అలాగే, కొవిడ్ కాలంలో పనిచేయని వారికి సర్టిఫికెట్లు జారీ చేయడం, ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన, సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడం వంటి అంశాలు ప్రజల భద్రతకే ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు.

## స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా

**– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి పిలుపు**

**ఆలూరు, ఆగస్టు04, ప్రభాతవార్త :**



స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలూరు పట్టణంలో మంగళవారం చేపట్టే విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున అన్నివర్గాల ప్రజలు, పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి, రైతుసంఘం మండల కార్యదరి ్శ ఈరన్న పిలుపునిచ్చారు. సోమవారం ఆలూరు పట్టణంలో స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు విద్యుత్ చార్జీలను పెంచమని, స్మార్ట్ మీటర్లను బిగించబోమని చెప్పి నేడు విద్యుత్ చార్జీలను పెంచి స్మార్ట్ మీటర్లను బిగించడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో సామాన్య ప్రజలపై పెనుభారం పడుతుందన్నారు. నేడు జరిగే ధర్నాలో అన్నివర్గాల వారు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. సీఐటీయూ నాయకులు కృష్ణ, పరమేష్‌గౌడ్, రంగస్వామి పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల మహిళా బ్యాంకు అధ్యక్షురాలు మృతి

**– బాధితా కుటుంబానికి ఐపీఎస్ అధికారి పరామర్శ, ఆర్థిక సాయం**

**దేవనకొండ, ఆగస్టు04, ప్రభాతవార్త;**



మండలంలోని కప్పట్రాళ్ల గ్రామ మహిళా బ్యాంకు అధ్యక్షురాలు హనుమంతమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషాధ వార్త తెలుసుకున్న కప్పట్రాళ్ల గ్రామ దత్త పుత్రుడు, సీనియర్ ఐపీఎస్ అధికారి, ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ బాధితా కుటుంబ సభ్యులను సోమవారం ఫోన్ ద్వారా పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు. ఆయన సూచన మేరకు బాధితా కుటుంబానికి తక్షణ సాయంగా రూ.5 వేలు ప్రోగ్రాం మేనేజర్ బి.నారాయణ, గ్రామ పొదుపు మహిళలు అందజేశారు. హనుమంతమ్మ మృతి బాధాకరమన్నారు. హనుమంతమ్మ మహిళా సంఘాల అభివృద్ధికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆమెను స్మరించుకున్నారు. హనుమంతమ్మ మృతి బాధాకరమని వాపోయారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చింతమాను రవికుమార్, సిబ్బంది సుధాకర్ ఉన్నారు.

## సూపర్‌వైజర్స్‌కు మొబైల్స్‌ను వెనక్కు ఇచ్చిన అంగన్‌వాడీటీచర్లు

**వెల్దుర్తి, ఆగస్టు4, ప్రభాతవార్త :**



వెల్దుర్తి సిడిపిఓ కార్యాలయంలో సోమవారం ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత,జిల్లా అధ్యక్షురాలు ఎస్.చాందినిల ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లకు ప్రభుత్వం ఇచ్చిన 2జి మొబైల్స్ పనిచేయనందున అంగన్‌వాడీటీచర్లు వెనక్కు ఇచ్చారు. వారు మాట్లాడుతూ 2జి మొబైల్స్ సపోర్ట్ చేయనందున బాలసంజీవని, ఓషణ ట్రాకర్ , ఎఫ్ఆర్ఎస్ యాప్స్ లలో అంగన్‌వాడీటీచర్లు పనిచేయడానికి ఏమాత్రం సపోర్ట్ లేనందుకు 3 సంఘాల ఆధ్వర్యంలో5 సెక్టార్లకు సంబంధించి దాదాపు 100 మంది దాకా మొబైల్స్‌ను సూపర్‌వైజర్లకు వెనకకు ఇచ్చా మన్నారు. 5జి సపోర్ట్‌తో ఉన్న మొబైల్స్‌ను ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను సైతర ప్రభుత్వం పట్టించుకొని పరిష్కరించాలన్నారు. ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, జిల్లా అధ్యక్షురాలు ఎస్.చాందిని, ప్రాజెక్ట అధ్యక్ష, కార్యదర్శులు సంధ్య,సుజాత,సెక్టార్ నాయకులు ఈదమ్మ, విజయ, వెంకటేశ్వరి, సునీత, విజయలక్ష్మీ, పద్మ, ఈశ్వరి, లక్ష్మీ కిషోరి, రేణుక, షమీనా, షబానా, సరస్వతి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## సుపరిపాలనతోనే రాష్ట్రం సుభిక్షం..

**– ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం – టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య**

**కౌతాళంరూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త ;**



ప్రజలు మెచ్చిన ప్రభుత్వమే కూటమి ప్రభుత్వమని, సుపరిపాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, టీబీపీ ఛైర్మన్ టిప్పుసుల్తాన్, సౌద్రి బసవరాజు, సుబ్రహ్మణ్యరాజు, రామలింగ, కురువ వీరేష్, యువ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కౌతాళంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. టీడీపీ నాయకులు డా.రాజానంద్, లక్కే గోవిందు, కర్రె బసన్నగౌడ్, రంగస్వామి, సురేష్, కురువ రమేష్, నభిసాబ్, గ్రామ నాయకులు నరసమ్మ, యల్లయ్య, శివ, రాజాసాబ్, వీరభద్ర, మాల ఈరన్న, అనిల్, జనసేన మహ్మద్, ఈరన్న, కర్రెప్ప, వీరేష్, ఈరన్న, ఉసేన్‌పీర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిముర్రిపాలు బిడ్డకు సంపూర్ణమైన శక్తి ఇస్తాయి

**: వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు : వైద్యాధికారి రాయుడు**

**ఆత్మకూరు, ఆగష్టు04, ప్రభాతవార్త :**



పుట్టిన బిడ్డకు జన్మినిచ్చిన తల్లి వెంటనే ముర్రిపాలు తాగిస్తే ఆ బిడ్డకు రోగ నివారణ శక్తిని తొలగించి సంపూర్ణమైన ఆరోగ్య శక్తి అందిస్తాయని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ వైద్యాధికారి రాయుడు తెలిపారు. సోమవారం వైద్యశాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు ముర్రిపాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ నెల 1వతేది నుంచి వారం రోజుల పాటు జరిగే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా పురటి బిడ్డకు తల్లిపాలు పటిస్తే ఆరోగ్య శక్తిని పెంచే విదంగా పోషక విలువలు ఉంటాయని గుర్తు చేశారు. చిన్న పిల్లల కోసం ప్రత్యేక వైద్యసేవలు అందించేందుకు ఎస్ఎన్సియు ఏర్పాటు చేసి



పిల్లలకు సోకే పసిరికలను నివారించే విదంగా వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్యులను ఏర్పాటు చేసి 0 నుంచి 10 సంవత్సరాల పిల్లలకు సేవలు అందిస్తున్నామన్నారు. వ్యాది నిరోదక శక్తిని నివారించే విదంగా బిడ్డకు తల్లిముర్రిపాలే ఎంతో ఆరోగ్యంగా అందిస్తాయని గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. గర్భవతులు, బాలింతలు వైద్యసేవలు పాటిస్తూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాలింతలు ప్రసూతి సమయంలో తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యమైన బిడ్డను జన్మిస్తారన్నారు. వీటితో పాటు ఆరోగ్యకరమైన వేడి వేడి ఆహర పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం లోపించకుండా శక్తివంతంగా తయారు చేసుకునేందుకు మాంసం ఉడికించిన గ్రుడ్డు, ఆకుకూరలతో పాటు సమయానికి వైద్యాధికారులు సూచించిన సరైన పద్దతిలో ఆరోగ్య సేవలను కాపాడుకోవాలన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పురటి బిడ్డలకు ముర్రిపాలు తాపించే విదంగా తల్లులు చొరవ తీసుకోవాలని వివరించారు. బిడ్డకు బలమైన శక్తిని అందించే ముర్రిపాలను వృదా చేయరాదన్నారు. ఆరోగ్య సేవలు ప్రజలకు విస్తృతంగా అందిస్తూ ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సర్వరోగ నివారనకు వైద్యులచేత ఆరోగ్య స్థితిగతులపై సేవలు అందించే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. వీరి వెంటా ఏఎన్ఎం అరుణ, ఎస్ఎన్సియు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది, తల్లులు, పురటి బిడ్డలు, పాల్గొన్నారు.

## వరి పంటను సరిపడు యూరియా ఇచ్చి అన్నదాతలను అదుకోండి

**నంద్యాల, జూలై 4, ప్రభాతవార్తప్రతినిధి :**



కూటమిప్రభుత్వం రైతులకు సరిపడే ఎరువులను అందించి అన్నదాతలను అదుకోవాలనినంద్యాలమాజీయంయల్ఎ శిల్పారవి చంద్రకిశోరురెడ్డి కోరారు. సోమవారము స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజక వర్గంలో ఎరువులపై జరుగుతున్న అవకతవకలపై తద్వారా రైతులు పడుతున్న కష్టాలపై మీడియా సమావేషము నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇస్సాకుబాష, పిపినాగిరెడ్డి గోస్పాడు మండల మాజీ సొసైటీ అద్యక్షులు రామసుబ్బారెడ్డి యం.క్రిష్ణాపురము సర్పంచు శీలం శివనాగిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బముగా మాజీయంయల్ఎ మాట్లాడుతూ మన నియోజకవర్గంలో జరిగిన తీరు గురించిచెప్పారు. కూటమి ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు సరిపడ ఎరువులను అందించి అన్నదాతలను అదుకోవాలన్నారు. ఎరువులలభ్యత ఉన్నా కూడ రైతులకు యూరియా పంఇపిణీ అరకొరవడవ అందిస్తున్నారన్నారు. దీనితో రైతులు కన్నీరు పెట్టుతున్నారని చెప్పారు. గోస్పాడు నంద్యాల మండలాల్లో రైతులకు అందించాల్సి న యూరియా ఎరువులు పంఇపిణీలో టిడిపి నాయకులు జోక్యముతో రైతులకు అందాల్సి న ఎరువులు టిడిపి నాయకుల గోడౌన్‌కు తరలిపోతున్నాయన్నారు. అదికారులు చేయాల్సి న పనులను కూటమి నేతలు చేస్తూ తమపార్టికి చెందిన వారికి మాత్రమే ఎరువులు అందేలా చూస్తున్నారు. గోస్పాడు మండలం సాంబవరము గ్రామంలో ఫీల్డుఅసిస్టెంటు దూదేకుల వెంకటరమణ టిడిపికి చెందిన రైతులకు మాత్రమే ఎరువులను పంపినీ చేశారు అదారాలతో సహా మా వద్ద ఉన్నాయన్నారు. జూలేపల్లి గ్రామంలో పెద్ద సుబ్బారెడ్డి రెడ్డిరవి అనే టిడిపి నాయకులు ఎరువులపంఇపినీ విషయంలో జోక్యము చేసుకోవడము ఏమిటిఅని ప్రశ్నించారు. జిల్లె గ్రామంబలో రైతులకు అందించాల్సి న ఎరువులను లారీ నుండి అక్కడిక్కడేచంద్రశేఖరరెడ్డి అనే టిడిపి నేత తరలించడము చూడండి. నెహ్రూరునగరులో వెలుగొండారెడ్డి రమణారెడ్డి అనే టిడిపి నేతులు పంపిణీలో జోక్యముచేసుకున్నారన్నారు. చాబోలు గ్రామంలో రెండు లారీల ఎరువుల లోడ్ వస్తే టిడిపికి చెందిన ఇద్దరు నేతలు జోజిరెడ్డి జయచంద్రారెడ్డిలు చేరో లారీ లోడును అక్కడి నుండి తరిలించారన్నారు. ప్రభుత్వం అదికారములోకి వచ్చిన తొలి ఏడాది రైతులకు అన్నదాత సుఖీ భవ పథకము ద్వారా రూ 20వేలు ఇవ్వాలిసి ఉండగా రెండివ సంవత్సరము అన్నదాత సుఖీ భవపథకము కింద కేవలము రూ 5000అందించిగొప్పలు చెబుతున్నారని చెప్పారు. నేడు రైతులు యూరియా కొరతతో సబ్సిడా లేక పంట దిగుబడులకు ధరల స్కిథరీకరణ లేక అన్నదాతలు అనేక ఇబ్బందలు పడుతున్నారని చెప్పారు.

## భార్యను చంపిన భర్త అరెస్ట్..రిమాండ్..

**కోసిగి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**



రోకలి బండతో తలపై భార్యను కొట్టి చంపిన భర్త దుద్ది నరసింహులును అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు..నిందితుడిని అదుపులోకితీసుకుని సోమవారం స్థానిక సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.. ఈ మేరకు సిఐ మంజునాథ్ తెలిపిన కేసు వివరాలుగత నెల జూలై 30వ తేది సాయంత్రం కోసిగి మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన దుద్ది నరసింహులు తప్పతాగి ఇంటికి వచ్చాడు..కాగా రోజు ఇలా తాగి వస్తే ఎలా అంటూ భార్య లక్ష్మి నిలదీసింది.. దీంతో ఇరువురి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి..దీంతో కోపేద్రుక్తుడైన నరసింహులు అక్కడే ఉన్న రోకలి బండతో భార్య లక్ష్మి తలపై కొట్టి పారిపోయాడు.. తీవ్ర గాయాల పాలైన లక్ష్మిని తన కుమారుడు, బంధువులుచికిత్స నిమిత్తం హుటాహుటిన ఆదోని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిందన్నారు..దీంతో మృతి చెందిన లక్ష్మి కుమారుడు ఉసేని కోసిగిపోలీసు స్టేషన్‌లో జరిగిన విషయంపై ఫిర్యాదు చేయడంతో హత్య కేసు నమోదు చేయడమైనదని సిఐ తెలిపారు.. ఇక అప్పటి నుండి పరారిలో ఉన్ననిందితుడు నరసింహులును సోమవారం అదే గ్రామ చివరో్ల ఉన్న అంజినేయస్వామి గుడి వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు, అలాగేభార్యను చంపడానికి ఉపయోగించిన ఆయుదమైన రోకలిబండను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు..

## టి.బి.ముక్త్‌భారత్ అభియాన్‌పై ర్యాలీ

**వెల్దుర్తి, ఆగస్టు4, ప్రభాతవార్త :**



రామళ్లకోట పి.హెచ్.సి పరిధిలోని వెల్దుర్తి హెచ్‌డబ్ల్యూసి-1లో టి.బి.ముక్త్ భారత్ అభియాన్‌పై సోమవారం వైద్యాధికారి డాక్టర్. భువనతేజ, వైద్యసిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గిపోవడం, 60 ఏళ్లు పైబడిన వారు. పొగ త్రాగువారు, మద్యవ సేవించువారు, పౌష్టికాహారం లోపం ఉన్న వారికి టిబి గళ్ల పరీక్షలు చేయించి, ఎక్స్‌రే తీయించాలన్నారు. టిబి వచ్చిన రోగులకు గ్రామస్థాయిలో దాతల ద్వార పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.భువనతేజ,ఎంపిహెచ్ఎస్ మోహన్,సిహెచ్ఓ అరుణ, ఏఎన్ఎం కుసుమప్రియ, టిబి సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఆశ కార్యకర్తలు చంద్రమ్మ, బీబీ, అలివేలమ్మ, గీతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపు తప్పి ఇద్దరు వ్యక్తులకు గాయాలు

**కొలిమిగుండ్ల, ఆగష్టు 4, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయపల్లె గ్రామం వద్ద సోమవారం సాయంత్రం ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు బైకు అదవు తప్పడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో గంగాధర్ అనే వ్యక్తి తీవ్రంగా గాపడగా నాగార్జున అనే మరో వ్యక్తికి స్వల్పంగా గాయపడ్డారు. వీరిద్దరు దేవగుడి గ్రామానికి చెందినవారు గాక రాయల్ చెరువు నుండి దేవగుడికి వెళ్తు ఒడగా ప్రమాదం చోటుచేసుకోగా 108 అంబులెన్స్ ద్వారా తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు 108 సిబ్బంది పేర్కొన్నారు.

## గంజహళ్లిలో చిరుత సంచారంపై ఫారెస్టు అధికారులు ఆరా

**– సీసీ కెమరాలు ఏర్పాటు చేస్తాము..**

**గోనెగండ్ల, ఆగస్టు 4, ప్రభాతవార్త :**



మండలంలోని గంజహళ్లి, ఎన్నెకండ్ల, గ్రామాలలో పంట పొలాలో చిరుత సంచరించినట్లు ఆయా గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఆదోని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ తేజశ్వని, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నూర్జహన్, బీట్ ఆఫీసర్ రవికుమార్ గంజహళ్లి గ్రామంలో విచారణ చేపట్టారు.చిరుత వచ్చిందా లేక మరో జంతువు ఏదైనా సంచరించిందా అని పొలాలలోని వాటి పాదముద్రలను పరిశీలించారు.గ్రామస్థులతో మాట్లాడారు.గ్రామ సర్పంచ్ రాముడు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం దున్నపోతును చంపి వేసిందని కళేభరం దగ్గరకు వచ్చి మాంసంను తిన్నట్లు వారు తెలిపారు.గత నాలుగు రోజుల క్రితం కూడా పంటపొలాలో పనులు చేస్తున్న రైతులకు చిరుత కనిపించిందని గ్రామస్థులు అధికారులకు వివరించారు.అనంతరం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ తేజశ్వని మాట్లాడుతూ చిరుత సంచరించిందన్నా ప్రాంతంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే చిరుత నా లేక హైనానా, తోడేలా అన్నది నిర్ధరణ అయ్యేవరకు పంట పోలాలకు ఒక్కరుగా వెళ్ల వద్దన్నారు. పిల్లలను, మహిళలను పొలం వైపు తీసుకువెళ్ల వద్దని రైతులకు కోరారు. అలాగే చిరుత పట్ల తీసుకోవాలసిన జాగ్రత్తలను వారికి వివరించారు.రాత్రి పూట గ్రామాలలోకి వస్తే మా పరస్థితి ఏమిటని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తుశారు.పంట పొలాలకు మహిళలు, పిల్లలు ఒంటరిగా వెళ్లేందుకు భయపడుతున్నారని పెద్దవారు కూడా గుంపులు గా వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అతి త్వరలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరింస్తామని ఫారెస్టు అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.

## పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం భోజనం

**నందికొట్కూరు, ఆగష్టు 4,ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలిసారిగా పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం ఎంతో పవిత్రమైన కార్యక్రమాన్ని పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్షులు శ్రీరామథియేటర్స్ అధినేత ఎం.రామిరెడ్డి, నవనంది హైస్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీధర్, హరిసర్వోత్తరెడ్డి ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఆర్.సునీత మాట్లాడుతు కళాశాల పూర్వపు విద్యార్థులు తాము చదివిన కళాశాల అభివృద్ధి కొరకు, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇంతటి మహోత్తర కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం హర్షణీయమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి కళాశాలకు మంచి పేరు తేవాలని, అంతేకాక కళాశాలలో తమ వంతుగా విద్యార్థులు చేరేందుకు కృషి చేయాలన్నారు. పూర్వపు విద్యార్థులు మాట్లాడుతు తాము చదివిన కళాశాలకు మా వంతుగా సహకారం అంధించేందుకు కృషి చేస్తున్నామని,ఇక్కడ మంచి అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులు అధిక సంఖ్యలో చేరాలని వారు కోరారు. కన్వీనర్ డా.అన్వర్ హుస్సేన్, పపి.వేణు, భూపాల్, ఖాజాభాషా, ఆర్ట్‌శ్రీను, రంగస్వామి, జార్జ్, సురేష్, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లను అధికారులకు అప్పగించిన అంగన్వాడీలు

**నందికొట్కూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త :**

ఈ సెల్ పోన్లతో అన్‌లైన్ వర్క్ చేయలేమంటూ అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు సోమవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్లకు సెల్‌పోన్లను అప్పగించారు. ఈ సంధర్భంగా సిఐటియూ పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్‌యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శిలు డి.మదార్‌బీ,హారతి, కృషిబ్బి మాట్లాడుతు అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు ఇచ్చిన పోన్లు పోషణ ట్రాకర్ బాల సంజీవని యాప్ అమలుకు సఫోర్టు చేయపోవడం వలన ఆన్‌లైన్ వర్క్ చేయలేమని వారు తెలిపారు. క్యాప్సర్ ఓపిటిఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు పంపిణి చేయాలని పెట్టిన నిభంధనలను అమలు చేయడానికి అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. సరుకులన్ని ఒకేసారి రావడం లేదని, నెట్‌సిగ్నల్ లేక సర్వర్లు పనిచేయక పోవడం వలన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్పు చేయాలని ఎఫ్ ఆర్ ఇన్ అవుట్ రద్దు చేయాలని, ప్రతి సెంటర్ నిర్వహణకు ట్యాబులు ఇవ్వాలని, 5జి నెట్ ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో ఉచిత స్టడి హాల్ ఏర్పాటు

**నందికొట్కూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త :**

పట్టణంలోని భరత్ కాంప్లెక్స్‌నందు విద్యార్థి సంఘం నాయకులు వేటూరి రంగస్వామి ఆధ్వర్యంలో ఉచిత స్టడి హాల్‌ను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఎస్.జి.ఎఫ్.సెక్రటరీ పెరుమాళ్ళ శ్రీనాథ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు పోటీ పరీక్షలకు సిద్దపడే యువతకు స్టడి హాల్ ఎంతో ఉపయోగపడుతుందని, ఈ స్టడి హాల్ ఏర్పాటుకు అమెరికాలో నివాసం ఉంటున్న విశ్రాంత డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కన్నా ఎంతో తోడ్పాటు అంధిస్తున్నారని, తన వంతు కూడా రత్న ఫౌండేషన్ ద్వారా సహకారం అంధిస్తానని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి, బార్ అసోసియేసన్ మాజీ అధ్యక్షులు భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనువాసులు, ఆచార్య నాగార్జున యూనివర్శిటి రాజన్న, విజయ్, రియాజ్, నవీన్, సాగర్, తేజ, శ్రీరాములు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ కూరగాయలతోనే ఆరోగ్యం పదిలం

**రుద్రవరం, ఆగష్టు 4, ప్రభాతవార్త ః**

ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పండించిన ఆకు కూరగాయలు తినవడం వల్ల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ ఎంసిఆర్పీలు శివశంకర్, ఎల్టు గౌరి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని తహశీల్దార్ కారా ్యలయ అవరణలో ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన ఆకు కూరగాయల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ఆకు కూరగాయాలను వివిధ శాఖలకు చెందిన అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ మండలంలోని నర్సాపురం, మందలూరు గ్రామాల్లో యూనిట్ ఏర్పాటు చేసి అన్నిరకాల ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పండిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు ఆకు కూరగాయాలు తినడం వల్ల మనష్యుల ఆరోగ ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులు రైతులు పాటించడం వల్ల వాతావరణంలో కాలుష్యం తగ్గిస్తుందన్నారు. అలాగే భూమి సారవంతమైన నేలగా మారుతుందన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు చేరుకూరుతాయన్నారు. ఏటిఎం మోడల్ వల్ల రైతులకు నిరంతర ఆదాయం వస్తుందన్నారు. అందువల్ల రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీలు సుబ్బరాయుడు, పి నరసింహుడు, సుభద్ర పాల్గొన్నారు.

## డీలర్లు స్టాకు బోర్డులో ధరల వివరాలు పొందుపరచాలి

**దేవనకొండ, ఆగస్టు04, ప్రభాతవార్త;**

డీలర్లు తప్పనిసరిగా స్టాకు బోర్డులో ఎరువులు, విత్తన ధరల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని పత్తికొండ ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్, దేవనకొండ ఏఓ ఉషారాణి అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో డీలర్లతో సమావేశమై మాట్లాడారు. డీలర్లు అనుమతి లేని బయో మందులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు విక్రయించిన వాటికి సంబంధించి కచ్చితంగా బిల్లు ఇవ్వాలన్నారు. కాలం చెల్లిన మందులు, ఎరువులను విక్రయించరాదన్నారు. అలాగే రైతుసేవా కేంద్రం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. మంగళవారం నుంచి పంటల నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని రైతులు ఏ పంట వేశారో ఆ పంట వివరాలను నమోదు చేయించుకునేలా వ్యవసాయ సిబ్బంది చూడాలన్నారు. రైతులకు ఈనెల 14వ తేదీ వరకు పంటలకు ఇన్సూరెన్స్ చేయించేందుకు అవకాశం ఉందన్నారు. ఏఈఓలు రంగన్న, అబ్దుల్‌సలాం,మల్లికార్జున, రైతుసేవా కేంద్రం సిబ్బంది, దేవనకొండ అగ్రి డీలర్స్ పాల్గొన్నారు.

## ఎం ఈవో కబీర్ సాబ్ కు సన్మానం

**హొళగుంద, ఆగస్టు04, ప్రభాతవార్త ;**

దూదేకుల సంఘం సీనియర్ నాయకుడు. కె.పి పిరన్న. ఆధ్వర్యంలో. జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న కబీర్ సాబ్ కి ఎంఈఓ2. ప్రమోషన్ రావడంతో కబీర్ సాబ్ నూర్ భాషా దూదేకులం సంఘం నాయకులు. సన్మానం చేయడం జరిగిందన్నారు.ఈ ఇలాంటి ప్రమోషన్లు మరెన్నో రావాలని ఆ దేవుని వేడు కుంటున్నట్లు దూదేకుల నూర్ భాషా సంఘం నాయకులు తెలిపారు.దూదేకుల నూర్ భాషా సంఘం నాయకుడు. కె.పి పిరన్న. ప్రధాన కార్యదర్శి. ఎంపీ మెదహాలు హుస్సేన్ పీరా. దూదేకులం సహాయ కార్యదర్శి సాయిబేష్ దూదేకులం యూత్. దాదావలి. సిద్ధికు. దూదేకులం సీనియర్ నాయకుడు బడే సాబ్. దూదేకుల మండల అధ్యక్షులు. టీ పి సాయిభేష్ మండల కో ఆప్షన్ నెంబర్. అలాగే. సిద్దిక్ సాబ్ మహబూబ్ బాషా. కమలి భాష. ఖాదర్ భాషా. చినిగీ సాబ్. షేకాన్న మరియు దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో విద్యాభివృద్ధి సాధ్యం - ఎంఈఓ

**వెలుగోడు, ఆగస్టు 4, ప్రభాతవార్త :** విద్యాభివృద్ధి సాధించాలంటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం సమిష్టిగా కృషి చేస్తే సాధించవచ్చునని మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్ అన్నారు. సోమవారం వెలుగోడు పట్టణంలోని సీపీ నగర్ ఉర్దూ పాఠశాలలో నూర్ మొహిద్దీన్ ఎల్ఎఫ్ఎల్ విధులు నిర్వహిస్తూ బదిలీపై బనగానపల్లి ఉర్దూ ప్రాథమిక పాఠశాల వెళ్ళిన అయన సన్మాన కార్యక్రమాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ కుమార్ అధ్వర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగికి మొదటి రోజుతో పాటు రిటైర్మెంట్ అరోజే తెలిసిపోతుందని, దీనితో పాటు




బదిలీలు సర్వసాధారణమని దాని అనుగుణంగా ప్రతి ఉద్యోగి నడుచుకోవాలన్నారు. ఉర్దూ పాఠశాలలో విద్యార్థులు తగ్గుతున్నాయని తెలుసుకోని నూర్‌మొహిద్దీన్ ప్రయివేటు పాఠశాలల మాదిరిగా పాఠశాల కరపత్రాలను తయారు చేసి సమ్మర్ సెలువులలో విద్యార్థుల ఇంటింటికి ఉపాధ్యాయుల బృందంతో కలిసి వెళ్ళి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం సన్మాన గ్రహిత మాట్లాడుతూ నేను ఎక్కడ పని చేసిన తోటి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతోనే ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. దీంతో పాటు మైనార్టీ పెద్దలు, మీడియ మిత్రుల సలహా, సూచనలు తీసుకోని అందరితోపాటు తనవంతు కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం నూర్ మోహిద్దీన్ దంపతులకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. మైనార్టీ నాయకులు మోమిన్ రసూల్, హిదాయత్ అలి ఖాన్, నసురుల్లాఖాన్, సయ్యద్, పాఠశాల ఉపాధ్యాయుల అక్బర్, జాకీర్ హుసేన్, షహనా, నజీరున్నిసా, శంషాద్, అహమ్మద్ హుసేన్, రఫిక్, రామకృష్ణ, ఖలీల్ అహ్మద్, సుబ్రహ్మణ్యం, ఎమ్మార్సీ సిబ్బంది వకీల్, అరుణ, నాగన్న, ఐఈఆర్టీ పీవీడీఎస్ రావు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆమెరికా విఐఎల్‌పి కార్యక్రమానికి బిజెపి అధికార ప్రతినిధి డా.వినూషరెడ్డి ఎంపిక

**కర్నూలు విద్య, ఆగష్టు 4, ప్రభాతవార్త :** రాజకీయాల్లో మరియు సమాజంలో మహిళల పాత్రపై ఆమెరికాలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్ షిప్ ప్రొగ్రామ్‌కు (ఐవిఎల్‌పి) భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి డాక్టర వినూషరెడ్డిని భారత ప్రతినిధిగా ఎంపిక చేయడం జరిగిందని భారతీయ జనతాపార్టీ ప్రకటించింది.



ఆమెరికా డిపార్టుమెంట్ అఫ్ స్టేట్ నిర్వహిస్తున్న ఐవిఎల్‌పి కార్యక్రమం భావి ప్రపంచ నాయకుల మధ్య పరస్పర అవగాహనకు భావజాల మార్పిడికి ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు. ఈసంవత్సరం నిర్వహిస్తున్న బహుళ ప్రాంతీయ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 20 మంది విశిష్ట నాయకురాల్లలో ఏకైక భారత ప్రతినిధి. ఈకార్యక్రమంలో జపాన్, జర్మనీ, పోలాండ్, ఆర్జెంటినా, ఉక్రెయిన్, బల్లేరియ, సింగపూర్, బెబనాన్, ఇరాక్, సౌత్ కోరియా, సౌత్ అఫ్రికా మరియు తైవాన్ దేశాల ప్రినిధులు పాల్గొనుచున్నారు. ఈసందర్భంగా డా.వినుషరెడ్డి స్పందిస్తు అంతర్జాతీయ కార్యక్రమానికి ఎంపిక కావడం వినమ్రతాపూర్వకంగా గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు గొప్పదార్శనికుడైన నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రభుత్వంలో అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడానికి ఇస్తున్న ప్రొత్సహన్ని ఇది ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. డా.వినూషరెడ్డి తరచు రాష్ట్ర, జాతీయస్థాయిలో టివి ద్వారా చర్చా వేదికలలో పాల్గొని భారతీయ జనతాపార్టీ వాణి బలంగా వినిపించింది.

## భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- తహసీల్దార్ లక్ష్మీనారాయణ**

**హాలహర్వి, ఆగస్టు04, ప్రభాతవార్త ;** వీఆర్వోలు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంగా వీఆర్వోలు వివాదాస్పద భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో రైతుల నుంచి నీటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే



చౌకదుకాణాల ద్వారా కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీటీ బ్రహ్మయ్య, ఆర్ఐ చంద్రశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

## 5వ తేదీన విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా

**నందికొట్కూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త :** విద్యుత్ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీల పెంపుదలు వ్యతిరేకంగా ఈ నెల 5వ తేదీన స్తానిక విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం




జరిగిన సమావేశంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రావు, సిఐటియూ టౌన్ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, ఉస్మాన్‌బాష, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మజీద్‌మియ్య మాట్లాడుతు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలలోకి రాకముందు గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు ఐదు సంవత్సరాల్లో 32 వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని, ఆదాఇతో ఒప్పందం చేసుకొని స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధమయ్యరని, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి, పగలగొట్టండి అని ప్రజలకు పిలుపు నిచ్చి అధికారంలో రాగానే వాటిని ప్రోత్సహించడం దారుణమని కావున ప్రజలు అధిక సంఖ్యలో ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

## ఆర్.ఎం.పి. డాక్టర్ గీతారాణి అరెస్టు

**నందికొట్కూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త:** పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన జి.శ్రీవాణికి అబార్షన్ చేసి ఆమె మృతికి కారుకురాలైన ఆర్.ఎం.పి.డాక్టర్ గీతారానిని సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు రూరల్ సి.ఐ.సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో శ్రీవాణికి మూడవ సారికూడా స్కానింగ్‌లో ఆడి శిశువు అని తెలడంతో ఆమె భర్త లోకేష్ నందికొట్కూరులోని గీతారాణిని సంప్రధించగా ఆమె అబార్షన్ చేయడంతో వైద్యం వికటించి గత నెల 30న



మృతి చెంధిందని మృతురాలి తల్లి శివమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీవాణి భర్త లోకేష్, అత్త నాగేంద్రమ్మ, ఆర్.ఎం.పి. గీతారాణి, స్కానింగ్ సెంటర్ శేఖర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ.తెలిపారు. ఈ నెల మూడవ తేదీని గుజ్జుల లోకేష్, గుజ్జుల నాగేంద్రమ్మలను అరెస్టు చేసి కోర్టు పంపగా 4వ తేదీ ఆర్.ఎం.పి. డా.గీతారాణిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సి.ఐ.తెలిపారు. ఇంకా ఈ కేసులో ఎవరైనా ఉన్నారా అని సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు మధ్యలో ఆగిన బడి బస్సు..

**: పిల్లలతో తోయించిన డ్రైవర్..ట్రాఫిక్ అంతరాయం..**

**కోసిగి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** బడి బస్సు రోడ్డు మధ్యలో ఆగడంతో ఉరుకుంద ఈరన్న భక్తులు పలు అవస్థలు పడ్డారు..అయితే నిలిచిన మిని బస్సును పిల్లలతో తోయించినా అదికదలలేదు.. ఏమిటని గమనిస్తే బస్సులో అవసరమైన డీజిల్ అయిపోయింది.. కాగా ప్రైవేట్ పాఠశాల అయిన మౌంట్



కార్మెల్ పాఠశాలకు చెందినఈ మిని బస్సు నిర్వహణలో లోపం కనిపిస్తోంది.. కనీసం బస్సులో ఉండాల్సిన డీజిల్ సైతం గమనించకపోవడం విశేషం.. అంతేకాక అసలేశ్రావణ మాసం..భారీగా ట్రాఫిక్ ఉంది.. ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రానికి ఈ దారిలోనే వెళ్లేది.. అయితే ఇదే దారిలో బడిబస్సు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తి స్థాయిలో నిలిచిపోయింది..దీంతో వెంటనే ఎస్ఐ హనుమంతరెడ్డి తన సిబ్బందితో కలసి ఈ ట్రాఫిక్‌ను సరిచేసారు.

## పాములపాడు ఏపీవోగా జయంతి

**పాములపాడు రూరల్, ఆగష్టు 4, ప్రభాతవార్త :** పాములపాడు ఏపీవోగా జయంతి బాధ్యతలు స్వీకరించారు. ఎన్ఆర్ఈజిఎసఎస పాములపాడు ఏపీవోగా విదులు నిర్వహిస్తున్న అలివేలు మంగమ్మ డిప్యూటేషన్‌పై నందికోట్కూరుకు వెళ్లగా సంజామలలో విధులు నిర్వహిస్తున్న జయంతి పాములపాడు ఏపీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జయంతి మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్ల, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సహకారంతో మండలంలో ఉపాధి హామిపథకం పురోగతి సాధించేందుకు విధులు నిర్వహిస్తామన్నారు.




## వాహనాల తనిఖీ

**వెలుగోడు, ఆగష్టు 4, ప్రభాతవార్త :** వాహనాలు నడిపే వారు నిర్దిష్ఠ వేగంలో నడిపి సురక్షితంగా గమ్య చేరాలని ఎస్సై సురేష్ అన్నారు. సోమవారం మక్కా మస్జీద్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సంబందించిన రికార్డులేని, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇలా పలు కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. అయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో



అప్రమత్తంగా ఉండాలని, రహదారి సూత్రాలను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెంట్ తప్పకుండా ధరించాలని ప్రమాదాలు జరిగినప్పుడు అది మీ ప్రాణాలను కాపాడుతుం దన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వవద్దని వారికి నడిపే సామర్థ్యాలు , రహదారి సూత్రాలు తెలియవు, తెలిసి తెలియని వయస్సుదీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయరు. కావున తల్లిదండ్రులు విషయాన్ని గమనించాలని లేని పక్షాన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. బస్సులో డీజిల్‌ను వేసుకున్న తరువాత బడి పిల్లలతో ఉన్న బస్సు కదలడంతో ట్రాఫిక్ అంతరాయం తొలగిపోయింది. ఏది ఏమైనామౌంట్‌కార్మెల్ బస్సు నిర్వహణపై సంబందిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## బాల్యవివాహాలు చేయడం నేరం

**- జిల్లా నోడల్ అధికారి రఘు**

**మంత్రాలయం, ఆగస్టు04, ప్రభాతవార్త ;** సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయడం నేరమని జిల్లా నోడల్ అధిాఆరి రఘు అన్నారు. సోమవారం మండలంలోని కల్లుదేవకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం



యువకులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు వల్ల కలిగే దుష్ప్రభావాలపై తెలియజేశారు. చిన్నవయస్సులో ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేయడం వల్ల గర్భ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడతారన్నారు. మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదమన్నారు. బాల్యవివాహాలను ఎవరూ ప్రోత్సహించరాదన్నారు. వీరి వెంట మండల వైద్యాధిాఆరిణఆ డాక్టంర గోవిదమ్మ, సూపర్‌వైజర్‌లు మాధవస్వామి, భారతి, గోవిందమ్మ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌కు మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపిక

**పాములపాడు, ఆగష్టు 4, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాపోటీల్లో పాములపాడు ఆదర్శపాఠశాల విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగరవీంద్ర తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో ఐదుమంది విద్యార్థులు



పూజ వైష్ణవి, సానియా, సబియా, చరణ్, రాజులు అద్భుతంగా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు.రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ సాయిని ప్రత్యేకంగా అభినందించారు.

## కార్మిక కర్షక ఉద్యమనేత కామ్రేడ్ టి షడ్రక్‌కు జోహార్లు

**చాగలమర్రి, ఆగష్టు 4, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలోని కార్మికులు, రైతులు, కూలీలు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల హక్కుల కోసం అనునిత్యం పోరాటలు నిర్వహించడంలో ముందుండి సిపిఎం పార్టీ ఎర్రజెండా ముద్దుబిడ్డ షడ్రక్ తన జీవితాన్ని ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారని చాగలమర్రి మండల సిపిఎం నాయకులు ఇసుకపల్లి మహబూబ్ బాష తెలిపారు. స్థానిక



సిపిఎం పార్టీ కార్యాలయంలో షడ్రక్ ఐదవ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించి షడ్రక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రి మండలం పెద్దబోధనంగ్రామంలో జన్మనించి కా మ్రెడ్ షడ్రక్ పేపర్‌మిల్లు నాయకుడుగా కర్నూలులో కార్మిక వర్గ పోరాటంలో చురుగ్గా పాల్గొని అనతికాలంలోని సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు. నంద్యాల జిల్లాలో కార్మిక, రైతులు, రైతుల, గిరిజనుల హక్కుల కోసం అనునిత్యం పోరాటలు నిర్వహించేవారని తెలిపారు. ఆయన అనునిత్యం ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. జిల్లాలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంగా అంటరాని తనానికి వ్యతిరేకంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి నెల రోజులపాటు పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదల కోసం ఉద్యమాలు చేయడంజరిగిందని. చాగలమర్రి, రుద్రవరం, శిరివెళ్ళ మండలాల్లోపెద్ద ఎత్తున జనసమీకరించి పోరాటాలు చేయడం ముందుడేవారన్నారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ గౌస్, వేణు, మహేష్, షరీఫ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే చంద్రన్న సంచార వైద్యసేవలు

**- వైద్యాధికారి బాబు**

**రుద్రవరం, ఆగష్టు 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని 1వ సచివాలయంలో సోమవారం చంద్రన్న సంచార వైద్యశిబిరాన్నినిర్వహించినట్లు నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి బాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్థానిక 1వ సచివాలయంలో ప్రతినెలలో మొదటి సోమవారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా చంద్రన్న సంచార వైద్యశిబిరాన్ని



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో 104 వాహనం ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతన్న బిపీ. షుగర్, అస్తమా, కీళ్ళనొప్పులు వంటి వ్యాధులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణి చేశామన్నారు. అలాగే గర్భవతులకు, బాలింతలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి సాధారణ దగ్గు, జ్వరం, జలుపు వంటి వ్యాధులకు చికిత్సలు అందించడం జరిగిందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధుపడుతున్న ప్రతిఒక్కరు ఈ వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. సూపర్‌వైజర్ ఝాన్సీరాణి, ఎంఎల్‌హెచ్‌పి హరిప్రియ, హేమా, ఎఎన్ఎం లక్ష్మీదేవి, 104 డేటా అపరేటర్ ప్రశాంత్, ఫైలెట్ మహేష్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు, మోసానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్..!

**పెద్దకడబూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:** వెన్నుపోటు, మోసానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు అని చేతగాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాడని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి పురుషోత్తం రెడ్డి మండల కన్వీనర్ బాపురం రామ్మోహన్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలో తారాపురం



రంగాపురం చిన్నకడబూరు గ్రామాల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి యువనేత ప్రదీప్ రెడ్డి ఆదేశాలతో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ గిడ్డా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వివరించారు. ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం కోసం సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నేడు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మోసం చేశారన్నారు. చాలా గ్రామాల్లో తల్లికి వందనం డబ్బులు రాలేదని ఒక ఇంట్లో ఒకరిద్దరికి ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కి సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వము ఒక్కటే 20,000 రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు మహిళలకు షరతులు లేకుండా ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేయాలని 50 ఏళ్లకే పింఛను పథకము ఎక్కడికెళ్ళిందన్నారు 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500 ఎప్పుడిస్తారని ప్రశ్నించారు టిడిపి నాయకులు ఇల్లు దగ్గరకు వస్తే ప్రజలు నిలదీయాలని కోరారు. వైసీపీ సీనియర్ నాయకులు బాపురం చంద్రశేఖర్ రెడ్డి గజేంద్ర రెడ్డి రవిచంద్ర రెడ్డి పూజారి ఈరన్న నరవ రాజశేఖర్ రెడ్డి జాము మూకయ్యా ముక్కరన్న అర్లప్ప దయ్యాల మహబూబ్ జాము ఆంజనేయ వీరేష్ లక్ష్మన్న వివిధ గ్రామాల వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

**- మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి - జడ్జి పి.జె.సుధ పిలుపు**

**ఆదోనిలీగల్, ఆగస్టు04, ప్రభాతవార్త;** సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ సూచించారు. ఈ మేరకు సోమవారం జడ్జి ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేలా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలన్నారు. కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి కేసుల పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్,



బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాలు, కుటుంబ తగాదాలు (విడాకుల కేసులు కాకుండా) తదితర కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. ఇరువురి సమ్మతం మేరకే కేసులు రాజీ అవుతాయన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోకుండా కక్షిదారులు కేసులను న్యాయవాదుల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు.

## పదోన్నతులు బదిలీల పై ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి

**హులగుంద, ఆగస్టు04, ప్రభాతవార్త ;** పదోన్నతులు బదిలీల పై వెళ్లిన ఉపాధ్యాయుల జీతాలు చెల్లించి బదిలీలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి హుళగుంద ఎస్ టి యు నాయకుడు డిమాండ్ చేశారు సోమవారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ నేడు వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు



కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వం పదోన్నతులు మరియు బదిలీలు పొందిన ఉపాధ్యాయుల యొక్క జీతాలు చెల్లించాలని, అలాగే బదిలీలు పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, జిల్లా అదనపు కార్యదర్శి సుంకన్న, హుళగుంద మండల శాఖ అధ్యక్షులు వై వెంకటేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై జిల్లా ఉన్నత దృష్టి సారించి న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. మండల శాఖ గౌరవ అధ్యక్షులు ఎస్ పోతరాజు, మండల గౌరవ ఉపాధ్యక్షులు జి దొడ్డ బసప్ప,జిల్లా సహా కార్యదర్శి బి.టి. ఖలందర్ పాల్గొన్నారు.

## దాణాపురం రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాల

**హుళగుంద, ఆగస్టు04, ప్రభాతవార్త ;** హుళగుంద దానాపురం రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎస్డిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున హోళగుంద నుండి దాణపురం రోడ్డు సమస్యపై ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ కి



వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పై జిల్లా ఉన్నత అధికారుల దృష్టకి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారు తెలిపారు ఒక వారంలోపల హోళగుందకు విజిట్ చేస్తానన్నారని తెలియజేశారు. గత 20 సంవత్సరాలు నుండి ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన సమస్య పరిష్కారం కావడం లేదు ఏ రాజకీయ నాయకులు మారిన సమస్య పరిష్కారం కావడం లేదు హుళగుంద మండలంతో పాటు దాదాపు 35 నుంచి 40 గ్రామాల ప్రజలు రోజు వారిగా ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తుంటారు. ఈ రోడ్డు సమస్య వల్ల ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. హుళగుంద ప్రాథమిక పాఠశాలలో దాదాపు 2000 మంది విద్యార్థులు ఉన్నా సరే ప్రభుత్వ టీచర్లు హుళగుంద రావడానికి ఆసక్తి చూపడం లేదన్నారు.ఇది ఇలా ఉంటే ఆరోగ్యపరంగా చూస్తే కొన్నిసార్లు డెలివరీ పేషెంట్లను డాక్టర్లు వెంటనే ఆదోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చిన సమయానికి వెళ్లలేకపోతున్నారు కొన్నిసార్లు ఎమర్జెన్సీ పేషెంట్లను హాస్పిటల్ కి తీసుకుపోవాలంటే మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయే సమయాలు కూడా ఉన్నాయి అని అన్నారు. ఈ సమస్యను ఉన్నత అధికారుల మరియు రాజకీయ నాయకులకు తెలియపరచడానికి హుళగుంద మండల ప్రజలు జేఏసీ గా ఏర్పడి వినతి పత్రాలు నిరసనలు చేసిన సరే ఎటువంటి ఫలితం రాలేదన్నారు టీడీపీ ప్రభుత్వమైన స్పందిస్తూ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున డిమాండ్ చేశారు ఈ సమస్య పరిష్కారం కాకపోతే అన్ని పార్టీలు కలిసి ప్రజాసంఘాలు రైతు సంఘాలు విద్యార్థి సంఘాలు కలిసి దాణాపురం హైవే బ్లాక్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు హమీద్ ఉపాధ్యక్షులు కొలిమి సలాం ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ కోశాధికారి అల్లా ప్రకాష్ కార్యవర్గ సభ్యులు అస్లాం షఫీ చికెన్ బక్షి రహంతుల్లా పాల్గొన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ కోసం వాల్మీకుల ఐక్యత అవసరం!.

**: వాల్మీకుల శక్తిని చాటుదాం - పోరాటాలకు సిద్ధం కండి : మారెళ్ళ అంజి.**

**ఆదోని, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆదోనిలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలని వాల్మీకి బోయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ల అంజి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని దివాకర్ రెడ్డి నగర్‌లో వాల్మీకి నేతల సమావేశం నిర్వహించి అనంతరం



మాట్లాడారు. వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ ఇప్పుడు రాకపోతే ఎప్పుడో అంటూ ప్రశ్నించారు. రిజర్వేషన్ కోసం ఉద్యమాలు నిర్వహించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. తాజాగా విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో వాల్మీకి యువత ఉద్యోగాలు సాధించడం హర్షణీయమని, రిజర్వేషన్ లభిస్తే ఇంకా ఎక్కువ అవకాశాలు మనకు లభిస్తాయన్నారు. రిజర్వేషన్ వలన సామాజిక, ఆర్థిక స్థితిలో మార్పు తేవవచ్చన్నారు.వాల్మీకి బోయ సమితి ఎటువంటి రాజకీయ పార్టీకి చెందదని, ఇది కేవలం వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధన లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే మండల, పట్టణ స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రతి వాల్మీకి ముద్దుబిడ్డ ఉద్యమానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వాల్మీకి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంగడి కృష్ణ, రామకృష్ణ, బెల్దర్ ఉరుకుందు, రంగస్వామి,, పెద్దయ్య, వాల్మీకి రంగ, ప్రెస్ రిపోర్టర్ రంగన్న, చిన్న బుజ్జి, రమేషు, రాము, హనుమంతు, శేఖర్, తిమ్మా, కేశవ, వీరాంజనేయులు, సుబ్బు, అంజి, లింగరాజు, మురళి, వంట మాస్టర్ సూరి, మాధవరెడ్డి, నరసింహా, మహేంద్ర, నాగేంద్ర, నాగరాజు, ఉరుకుంద, మధు, ప్రతాప్, చెన్నకేశవ, మధు, నాగరాజు, పాల్గొన్నారు.

## పదకొండు నైవేద్యాల శ్రీలక్ష్మి నరసింహా స్వామి

**ఎమ్మిగనూరు రూరల్, ఆగష్టు 04, ప్రభాతవార్త :** పదకొండు నైవేద్యాల శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఎమ్మిగనూరు మండల పరిధిలోని మసీద్ పురం గ్రామం లో వెలిశాడు. ఈ స్వామి శ్రావణమాసం రెండవ సోమవారం ఉత్సవాలు భాగంగా ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బివి సహకారం తోకర్నూలు దేవాదాయ ధర్మదాయ శాఖడిప్యూటీ కమీషనర్ పి.గురు ప్రసాద్, అసిస్టెంట్ కమీషనర్ బి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మసీద్



పురం సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి పి సి. రామ్ ప్రసాద్ నేతృత్వంలో ఆలయ సిబ్బంది సుబ్బయ్య ఆచారి,ఆలయ అర్చకులు ఈరన్న స్వామి, పాల్గొని ఏర్పాట్లతో శ్రావణమాస ఉత్సవాలు శ్రీ నరసింహస్వామికి పదకొండు నైవేద్యాలను సమర్పించి తమ ప్రత్యేక మొక్కులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్నూలు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవా సమాజ్ ట్రస్ట్ సభ్యులు చిరంజీవి రాంబాబు, అశోక్ కుమార్ ఎక్కడా లేని విధంగా మసీద్ పురం శ్రీ నరసింహస్వామికి పదకొండు నైవేద్యాలను ప్రత్యేక మొక్కులు గా భక్తులు శ్రీ నరసింహస్వామికి రెండు నైవేధ్యాలు, స్వామి వారి తల్లి రాణి ఛటిమాభాయ్ కు రెండు నైవేధ్యాలు,తమ్ముడు జాలాప్ప స్వామి కి రెండు నైవేధ్యాలు,అ కాశ్ భరం స్వామి కి రెండు నైవేధ్యాలు, ఆంజనేయస్వామి కి ఒక నైవేద్యం, నాగప్ప కట్టకు ఒక నైవేద్యం, గ్రామ దేవతకు ఒక నైవేద్యం చొప్పున భక్తులు మొత్తం పదకొండు నైవేద్యాలను సమర్పిస్తారని తెలిపారు. ఇలా సమర్పించిన నైవేధ్యాలలోని అన్నప్రాసదం ను తీసుకొని, మేము మావంతు గా సాంబార్, కరీ, మజ్జిగ తో కలిపి తిరిగి ఆ అన్నప్రసాదం ను భక్తులకు గత ఎనిమిది సంవత్సరాలుగా అందజేస్తున్నామని వారు తెలిపారు.

## తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి

**కర్నూల్ హాస్పిటల్, ఆగష్టు 4, ప్రభాతవార్త :** ఈరోజు తల్లి పాలు ఇవ్వడానికి వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వండి"తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి తల్లిపాలు ఇవ్వడానికి కావలసిన వసతులు కల్పించడం" అన్నది 2025 సం..ప్రాధాన్యత గా తీసుకొని ప్రచారం చేయాలని కర్నూలు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ కమ్యూనిటీ మెడిషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డా. సింధియా శుభప్రద ఆరోగ్య




సిబ్బందికి పిలుపు నిచ్చారు. సోమవారం కర్నూలు మండలంలోని ఉల్చాల గ్రామంలో ఆరోగ్య సిబ్బంది, మెడికల్ కాలెజి కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్, ఎల్.వి. టి. జి కాలెజ్ ఆఫ్ నర్సింగ్ లు సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, పాలివ్వడానికి కావలసిన వసతుల ఏర్పాటు గురించి మరియు ఏ విధంగా ఇవ్వాలి, ఇవ్వకూడదు అన్ని అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డ ఆరోగ్యంతో పాటు తల్లికి కూడా క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ దొరుకుతుందని అన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలిచ్చేతల్లు లకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బలమైన ఆహార పదార్థాలను ప్రతి తల్లికి చేరే విధంగా పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఎల్. వి. టి.జి కాలెజ్ ఆఫ్ నర్సింగ్ ఫ్యాకల్టీ ప్రియదర్శిని మాట్లాడుతూ తమ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు గర్భవతులకు పాలిచ్చే తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా వివిధ రూపాల్లో తయారుచేసిన ఆర్టికల్స్ ప్రదర్శిస్తూ సులభంగా అర్థమయ్యే విధంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తున్నామన్నారు.ఎంపిపి. వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ సాగర్ ఎంపీటీసీ రాములమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ ప్రవీణ,లెక్చరర్ సురేష్, ఎంపీ.హెచ్. ఇ.ఓ మక్బూల్, సూపర్వైజర్ సాయి, అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎమ్ లు ఎమ్ ఎల్.హెచ్.పి పాల్గొన్నారు.

## ఈ నీరు త్రాగితే రావా రోగాలు

**నందికొట్కూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కన దాదాపు రెండు నెలలుగా గ్రామానికి నీటి సరఫరా అయ్యే పైపులైన్ పగిలిపోయి భారీగా గుంత పడిన అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. త్రాగేందుకు నీరు వదిలిన సమయంలో గుంతలో నీరు నిండి మురికి నీరుగా ఇళ్ళకు వస్తున్నాయని అదే నీటిని తతాగవలసి వస్తున్నదని ఇలా అయితే



రోగాలు రావా అని గ్రామస్తులు మండి పడుతున్నారు. సీజినల్ ప్రబలు తున్నాయి పరిసరాలు శుభ్రంగా పెట్టుకోండి, మురికి నీరు నిలువ ఉంటే రోగాలు వస్తాయని చెప్పే అధికారులకు ఈ పైపులైన్ లీకేజీ కనపడడం లేదా అని, నిత్యం ఉన్నతాధికారులు, పాలకులు ఇదే రహదారిలో ప్రయాణిస్తున్న ఈ సమస్యను పట్టించుకోవడంలేదని స్తానికులు విమర్శిస్తున్నారు. కావున ఇప్పటికైన సంభందిత అధికారులు స్పంధించి ఎలాంటి సంఘటనలు జరగక ముందే పైపులైన్ లీకేజ్ మరమ్మత్తులు చేపట్టాలని లేని పక్షంలో ప్రజలు రోగాలల బారిన పడే ప్రమాదం ఉందని స్తానికులు తెలిపారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పట్ల నిర్లక్ష్యం వద్దు

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ఆగస్టు 04, ప్రభాతవార్త :**

పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ రోజు ఎక్కువగా పిజిఆర్ఎస్‌లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, గురుకుల పాఠశాలల సీట్లు అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు.. ఈ అర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు ప్రతి కేసు పై ప్రత్యేక దృష్టి సారించి, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ లు ఏ విధంగా పరిష్కరిస్తున్నారని పరిశీలించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను, గ్రీవెన్స్ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు... ఈ అంశం పై వచ్చే వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఆడిట్ చేయడంలో దేవాదాయ శాఖ, జిల్లా నీటి వనరుల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, వక్ఫ్ బోర్డు శాఖల వద్ద ఆడిట్ పెండింగ్ లో ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలి..కలెక్టరేట్ లో ఉన్న కార్యాలయాల పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగిందని, అయినప్పటికీ, టీ గ్లాసులు, ప్లేట్స్ కిందకు పడేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అలాంటిది కలెక్టరేట్ పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఎలా అని కలెక్టర్ ప్రశ్నించారు.. కలెక్టరేట్ కార్యాలయాల పరిసరాల్లో ఎటువంటి చెత్త చెదారం పడవేయకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ హెచ్ఓడి లను ఆదేశించారు.... ఈ అంశం పై హెచ్ఓడి లతో సమావేశం నిర్వహించుకుని కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు యూరియా సరఫరా చేయని.. కూటమి ప్రభుత్వం

**ఆలూరు రూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త :**

రైతులకు ఎరువులు,యూరియా అందించడం లో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆరోపించారు. సోమవారం ఆలూరు ఎంపిటిసి నాగమ్మ గృహ ప్రవేశానికి హాజరైన అయన విలేఖర్లతో మాట్లాడుతూ రైతుకి ఎకరానికి ఒక్క బస్తా ఎరువు మాత్రమే ఇస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పేది ఒక్కటి చేసేదొకటన్నారు. ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇస్తామని చెప్పి రూ. 7 వేలు మాత్రమే ఇచ్చారాని అదికూడా రైతులకు అందడంలేదన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి నెలకొందన్నారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాలు పెట్టి రైతులకు మేలు చేశామన్నారు.మరో వైపు టీడీపీ నేతలు చెపిన్న వారికే యూరియా బస్తాలు ఇస్తున్నారని ఆరోపించారు.కూట ప్రభుత్వం తెచ్చిన రూ.1లక్ష కోట్ల అప్పులు



ఎవరికి ఇచ్చారో చెప్పాలన్నారు. ఆడ బిడ్డ నిధిని కూడా ఇవ్వలేదన్నారు. 50 ఏళ్ళకే ఫించన్ అందిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందన్నారు. ఇంత జరుగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేవలం ప్యాకెజీకి పరిమితం అయ్యారని ఆరోపించారు.ఇప్పట్టికైనా ప్రభుత్వం రైతులకు సరిపడ్డ యూరియా ను సరఫరా చేయాలన్నారు.ఆయన వెంట వార్డ్ సభ్యులు గౌడప్ప,మాజీ ఎంపీటీసీ భాస్కర్,రాజశేఖర్,వరుణ్,అనిల్ తిక్కస్వామి పాల్గొన్నారు.

# యువకులు ఉద్యోగాలు సాధించడం గర్వకారణం

**– యువకులను అభినందించిన మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, ఆగస్టు04, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలంలోని యువకులు పోలీస్ ఉదో య్యగాలు సాధించడం మండలంలోని ప్రజలకు, వారి తల్లిదండ్రు లకు, ముఖ్యంగా ఎమ్మెల్యేగా తనకు గర్వకారణమని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన వీరనాగప్ప కుమారుడు నరసింహులు ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించడంతో ఎమ్మెల్యే ఆ యువకుడిని తమ ఇంటికి పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు. యువకుడి తల్లిదండ్రులు పడిన కష్టానికి కుమారుడు ఉద్యోగం సాధించి ప్రతిఫలం సాధించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం యువకుడి తల్లిదండ్రులు ఎమ్మెల్యేను పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోలే మాబాషా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా సమస్యలను పరిస్కరించాలి



**నంద్యాల, అగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఅర్‌యస్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను బాధ్యతాయుతము అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతముగా పరిష్కారించాలని జేసి విష్ణుచరన్ అదికారులను అదేశించారు. నంద్యాల కలెర్టరేట్‌లోన ప్రజాసమస్యల పరిస్కార వేదిక సమవేషపు హాలుల్లో సోమవారము జేసి అద్యక్షతన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బముగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబందిత అదికారులు క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జిదారునికి నాణ్యమైన పరిస్కారాని చూపించాలన్నారు. పెండింగు బియాండ్ యస్‌ఎల్‌ఎ రీఓపనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా పరిస్కారించాలన్నారు.

# కష్టజీవుల రాజ్యస్థాపనకై కృషిచేయడమే షడ్రక్‌కు నిజమైన నివాళి

**– పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం ఏ గఫూర్**




**కర్నూలు విద్య, ఆగష్టు 4, ప్రభాతవార్తః**

కార్మికుడిగా జీవితాని ్న ప్రారంభించి అంచలంచెలుగా సిఐటియు, సిపిఎం పార్టీల జిల్లా కార్యదర్శిగా ఎదిగి ఆయన చివరి వరకు కార్మిక వర్గ ప్రయోజనాల కోసం సమ సమాజం నిర్మాణం కోసం పరితపించిన వ్యక్తి టి షడ్రక్ అని పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుల ఎం ఏ గఫూర్ అన్నారు. సోమవారం టి షడ్రక్ 5వ వర్ధింతి సభ సిపిఎం నగర కార్యదర్శి టి రాముడు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ షడ్రక్ ఆశయసాధన కోసం మనమంతా కలిసి పనిచేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అందుకు పాలకవర్గం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తు ప్రజల్లో చైతన్యం తీసుకురాల్సిన అవసరం ఉందన్నారు. కార్య క్రమంలో కళాకారులు రాజు, లోకేష్, బతకన్న సరితలు జోహార్లు అర్పిస్తు పాటలు పాడారు.

# వార్తకు స్పందన

**ఆళ్లగడ్డ, ఆగష్టు 4, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ రామాలయ సమీపంలో మురికి నీరుపై గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యంతో డ్రైనేజి కాల్వలు నిండి మురికికూపాలుగా మారాయని సోమవారం వచ్చిన వార్తకు అధికారులు స్పందించి డ్రైనేజి కాల్వలోని మట్టిని తోడించి మురికి కాలువలను శుభ్రం చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు పంచాయితీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 97 ఫిర్యాదులు...

**: విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం..**

**నంద్యాల, అగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 97 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం



ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఫిర్యాదులలో కొన్ని.... 1). ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో ప్రభుత్వం వారు నాకు మంజూరు చేసిన భూమిలో గత 20 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్నాను కానీ ఇప్పుడు ఇదే గ్రామానికి చెందిన దావీదు అను అతను ఈ పొలం నాది అని దౌర్జన్యంగా నా పొలం దున్ని నష్టపరిచినాడని నాకు న్యాయం న్యాయం చేయండని కోటకందుకూరు గ్రామానికి చెందిన విజయకృష్ణుడు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు2).నంద్యాల టౌన్ నందమూరి నగర్ కు చెందిన తీ. రాముడు అనే వ్యక్తి నా కూతురికి ఉద్యోగం ఇప్పిస్తానని 2,33,000/ రూపాయలు తీసుకొని 1,40,000/రెండు సంవత్సరాల తర్వాత తిరిగి ఇచ్చాడు.మిగిలిన డబ్బులు ఇవ్వమని అడగగా ఇవ్వకుండా నన్ను బెదిరిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని తిమ్మాపురం గ్రామానికి చెందిన గోపాల్ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.3).వార్త ఆఫీస్ దగ్గర కర్నూల్ టౌన్ నందు నివాసం ఉంటున్న వి. లక్ష్మీదేవి అను వ్యక్తి దగ్గర రెండు లక్షలు కు చీటీ వేసినాను. చీటీ పూర్తయి సుమారు ఎనిమిది నెలల కావస్తున్న డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తుందని నాకు న్యాయం చేయండని బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామానికి చెందిన సురేంద్రబాబు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.నా వద్ద డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా నన్ను మోసం చేసిన రామోజీరావు పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన నాగరాజు గారు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

# పేదల ఆకలి తీర్చడమే కూటమి లక్ష్యం: టీడీపీ ఇంచార్జి రాఘవేంద్రరెడ్డి

**– అన్నా క్యాంటీన్' భవన నిర్మాణానికి కోసిగిలో భూమి పూజ...**

**– రూ.60 లక్షలతో అన్న క్యాంటీన్ ఏర్పాటు..**

**కోసిగి, ఆగస్టు 4, ప్రభాతవార్త**

పేదల ఆకలి తీర్చేందుకే అనా ్న క్యాంటీన ్లను ఏర్పాటు చేయడం జరుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ నల్లగౌన్ రాఘ వేంద్రరెడ్డి అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న అన్న క్యాంటీన్‌ను మంత్రాయం నియోజకవర్గంకు మంజూరు కాగా ఇందుకు సంబందించి కోసిగిలో ఈ అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటు చేసే నేపథ్యంలో సోమవారం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, బిజేపి ఇంచార్జీ నల్లగౌన్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలసి కోసిగిలోని సమగ్ర సమీకృత హాస్టల్ సమీపంలో భూమి పూజ చేపట్టారు..ఈ పూజా కార్యక్రమానికి కోసిగిమేజరు గ్రామ సర్పంచ్



సంజిపోగు అయ్యమ్మ, అధ్యక్షత నిర్వహించగా ఇందులో జిల్లా టీడీపీ రైతు విభాగం అధ్యక్షులు నరవ రమాకాంతరెడ్డి, కోసిగి నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, అర్లబండ సొసైటి అధ్యక్షులు నాడిగేని అయ్యన్న, ఎల్ఎల్‌సి అధ క్షులు టిప్పు సుల్తాన్, మాజీ జెడ్‌పిటిసి జక్కనగేని వెంకటేశ్వర్లు, వక్రాణి వెంకటేశ ్వర్లు హాజరు అయ్యారు..ముందుగా స్వర్గీయ ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా శ్రద్దాంజలి ఘటించారు. అలాగే పూజ కార్యక్రమాన్ని నిర్వహించి భూమి పూజను చేసారు.. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదవారు ఆకలితో అలమటించరాదనే సంకల్పంతో ఎన్‌టిఆర్ పేరు మీద అనా ్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి కేవలం రూ.5లకే రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు..జిల్లాల అన్ని చోట్ల ఈ అన్నా క్యాంటీన ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక సందర్భంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా నియోజకవర్గానికి ఒకటి ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బసలదొడ్డి ఈరన్న, చింతలగేని నర్సారెడ్డి, మాణిక్యరాజు, ఖలందర్, కౌతాళం యువనాయకులు సురేష్ నాయుడు, జ్ఞానేష్, సొట్టయ్య, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ఈశ్వరయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు..

# జననీ బ్యాంకులపేరుతో జనాన్ని మోసం చేసిన సీఈఓ అరెస్టు

**కోవెలకుంట్ల, అగస్టు 4,ప్రభాలతవార్త**

జననీ బ్యాంకు పేరుతో కోవెలకుంట్ల పట్టణంలో జనాన్ని నమ్మించి మోసము చేసి పరార్ అయిన బ్యాంకు సిఈఓ అకుల వెంకటరమణను అరెస్టు చేశామని సిఐ హనుమంతనాయక్ చెప్పారు. అయన తెలిపిన వివరా మేరకు 2021సంవత్సరములో జనవరి నెలలో తనకు ఉన్న పాత పరిచయాలతో గడ్డ మీద ఉన్న పద్మావతమ్మమరి కొంత మందితో కలిసి కర్నూల్ డిసిఓఆపీసులో 8‘10‘2021తేదాఇన జననీ బ్యాంకును రిజిస్టేషన్ చేయించారు. అందులో బాగంగా పద్మావతమ్మ సొంత ఇంటిలో గడ్డవీదిలో కోవెలకుంట్లలో బ్యాంకు ఏర్పాటు చేవారని చెప్పారు. దీనికి వెంకటరమణసిఈఓ, పద్మావతమ్మ కార్యదర్శి అమెకుమారుడు రవీంద్రారెడ్డి సలహాదారులు అమె కోడలు సౌజన్య మేనేజరుగా గౌరవ సలమాదారులు ఎత్తపు వాణీదేవి, కోశాదికారి హరిప్రియ మరియు అద్యక్షురాలు సుజాతలు నియమించారు,.వారి



పథకము ప్రకారముఎంతో ఘనంగా ప్రారంబించి ప్రచారమును కూడా చేశారు.దీనితో 800మందిన నిమ్మించి ఖాతాదారుల వద్దనుండి డబ్బులు వసూలు చేసి సొంతానిక వాడుకున్నారు. అదే కాకుండా బంగారము నతీసుకుని ముత్తూరు ఫైనాన్సు, యూనియన్‌బ్యాంకులో తాకట్టు పెట్టి రూ 40లక్షల దాకా దోచారు. ఈవిషయాన్ని సావిత్రమ్మమఅనే రిటైండ్ ఉద్యోగి సతీమని పిర్యాదుతో కేసుల నమోదు చేశామన్నారు. ఇక్కడు రాక ముందు జిల్లా యస్‌పిని కూడా కలిశారని అయన అదేశాల మేరకు కేసు నమోదు చేశామన్నారు. అందులో బాగంగా ఎ2 ముద్దాయిగా పద్మావతమ్మను అరెస్టు చేసి అమె ఖాతాలో ఉన్న 37లక్షలు సీజ్ చేశామన్నారు ఈ అకులు వెంకటరమణ ఇక్కడే కాకుండా నంద్యాల, బనానపల్లె, చాగలమర్రిలో కూడా బ్రాంచీలు ఏర్పాటు చేవారన్నారు. చాగలమర్రిలో ఒక అర్మిఉద్యోగినుండి 17లక్షలు వసూలు చేసుకున్నాడని ఇక్కడ 250మంది బనగానపల్లెలో 100మంది నంద్యాలో 40మంది కోవెలకుంట్ల 300మంది ఈయన బాదితులని చెప్పారు. మూడు చోట్ల కలిపి దాదాపు కోటి 10లక్షలు వసూలు చేవారని చెప్పారు. ఈ కేసులు మొదటి ముద్దాయి అయిన అకుల వెంకటరమణకు సోమవారము మూడులాంపుల సెంటరు వద్ద అరెస్టు చేశామని చెప్పారు.

# ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి

**: విద్యతోనే సమాజంలో మార్పు : బీసీ రాజారెడ్డి**

హాస్టల్ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రభుత్వ హాస్టళ్లలో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు బనగానపల్లె రూరల్, ఆగష్టు 04, ప్రభాతవార్త:విద్యా వ్యవస్థ బలోపేతంగా ఉంటేనే సమాజంలో మార్పు వస్తుందని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణ శివార్లోని రవ్వలకొండలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, బిసి హాస్టల్ , కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ను బీసీ రాజారెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆయా పాఠశాలల వద్దకు చేరుకున్న బీసీ రాజారెడ్డికి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు ఘన



స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజారెడ్డి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజా రెడ్డి మాట్లాడుతూ ... హాస్టల్ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంతో ఉపాధ్యాయ సిబ్బంది కోరిక మేరకు హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రభుత్వ హాస్టల్లో 1000 లీటర్ల సామర్థ్యంతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. స్వచ్ఛమైన తాగునీరు వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలకు జీర్ణకోశ, డయేరియా వంటి సమస్యలు రాకుండా ఉండేందుకు మినరల్ వాటర్ ఉపయోగపడుతుందన్నారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థిని , విద్యార్థులు స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్నారు. హాస్టళ్లలోకి సెల్ ఫోన్ లు తీసుకురాకుండా ఉపాధ్యాయులు నిఘా ఉంచాలన్నారు. చాలామంది సెల్ ఫోన్లకు బానిసలుగా మారి ఎంతో విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారన్నారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి సూచనలు సలహాలు పాటిస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత విద్యావంతులుగా ఎదిగి, ప్రభుత్వ, ప్రయివేటురంగ సంస్థల్లో రాణించవచ్చన్నారు. అడిగిన వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుచేసిన బీసీ రాజారెడ్డికి ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం ఎస్ఓ సునీత , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలాజీ , బిసి హాస్టల్ వార్డెన్ నాగేంద్ర పాల్గొన్నారు.

# నాటుసారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తాం

**– ఎక్సైజ్ సీఐ సైదుల్**

**– 27 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**– 475 లీటర్ల బెల్లంఊట ధ్వంసం**

**ఆదోనిటౌన్, ఆగస్టు04, ప్రభాతవార్త;** నాటుసారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. సోమవారం



నవోదయం 2.0లో భాగంగా ఆదోని పట్టణంలోని రణమండల కొండల్లో 27 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడులు చేయగా 475 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఆదోని పట్టణంలోని బోయ నాగిరెడ్డి, బావాజీపేటకు చెందిన బోయ శివలపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా తయారు చేసినా, అమ్మినా, కర్ణాటక మద్యం అమ్మినా, సరఫరా చేసినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎన్ని కేసులు నమోదు చేసినా మార్పు రాకపోతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు.

# వైసిపి నుండి టిడిపిలో చేరిక



**ఆదోని రూరల్ ఆగస్టు 4 ప్రభాతవార్త :**

ఆదోని మండలంలోని జాలమంచి గ్రామం నుండి వైసిపి నుండి 30 కుటుంబాలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో పెద్దఎత్తున సోమవారం టిడిపి పార్టీలోకి చేరిక గ్రామ వైసిపి నాయకులు వైసిపి పార్టీ నుండి దండు వెంకటేష్, బి హనుమంతు, హరీష్ అన్న గంగన్న, దండు తిక్కన్న, లాజర్, హరిజన హుసేని, బొంపల్లి వెంకటేశు, హరిజన ఈరన్న, మధుర ఈరమ్మ హరిజన నరసయ్య, సీతప్ప, .. ఈడిగ ఉసేని, ఈడిగ రంగనాథ్ ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి నాయకులు గోవిందప్ప బంగారయ్య శరణప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను పరిష్కారం.

**ఆదోని ఆగస్టు 4 ప్రభాతవార్త**



: గత దశాబ్దల కాలంగా నెలకొన్న భూ సమస్యను జిల్లా కలెక్టర్ రంజిత్ భాష సమస్యను పరిష్కరించడంతో చిన్న గోనే హాల్ చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి అనే రైతు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిష్కరించారు.. ఆదోని మండలం చిన్న గోనేహాల్ కు చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి కి సంతేకోడ్లూరు గ్రామ పరిధిలోని 435తి సర్వే నంబర్ లో 1.66 ఎకరాల భూమి ఉంది..ఇతడు తన అవసరాల కోసం 2015 లో తన భూమిని వేరే వారికి విక్రయించారు..భూమిని కొన్నవారు 2018 లో లోన్ కోసం బ్యాంక్ కు వెళ్లగా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలపడంతో భూమి కొన్న వారు విశ్వనాథ్ రెడ్డితో గొడవకు దిగడంతో, భూమి కొన్న వారికి విశ్వనాథ రెడ్డి డబ్బులు తిరిగి చెల్లించాడు.. 435తి సర్వే నంబర్ లో విశ్వనాథరెడ్డి భూమి 1.66 ఎకరాలతో పాటు 0.81 ఎకరాల వాగు పోరంబోకు భూమి కలిసి ఉండడంతో రెండూ కలిపి, మొత్తం 2.47 ఎకరాలను 2016 సంవత్సరంలో 22 ఏ కింద నోటిఫై చేశారు.. 2018 నుండి విశ్వనాథ రెడ్డి తన భూమిని నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు..చివరకు పిజిఆర్ఎస్ లో ఈ సమస్య జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా దృష్టికి రాగా, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి, విశ్వనాథ రెడ్డి భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి, డీ నోటిఫై చేశారు..సోమవారం విశ్వనాథ రెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి కృతజ్ఞతలు చెప్తూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న తన సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గారుపరిష్కారం చేశారని, వారిని తన ఇంటికి భోజనానికి రావాలని ఆహ్వానించడం విశేషం.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి బస (పల్లె నిద్ర)

**: కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు.**

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని, రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు. అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో పోలీసు అధికారులు, గ్రామాలలోని ప్రజలు యువత, తదితరులు పాల్గొన్నారు.

